PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 గురువారం 18 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## 60 కోట్లు దాటిన ఓటీటీ యూజర్లు

దేశంలో ఓటీటీ యూజర్ల సంఖ్య అత్యంత వేగంగా పెరుగుతోంది. తాజాగా మీడియా కన్సల్టింగ్ సంస్థ ఆర్మ్యాక్స్ ఓటీటీ ఆడియన్స్ రిపోర్ట్–2025 ప్రకారం, దేశంలో ఓవర్–ది–టాప్(ఓటీటీ) వీడియో ప్రేక్షకుల సంఖ్య 60.12 కోట్లకు పెరిగింది.ఇది దేశ జనాభాలో 41.1 శాతానికి సమానం. గతేడాది కంటే 10 శాతం అధికం. అంతేకాకుండా 14.82 కోట్ల మంది వినియోగదారులు యాక్టివ్ పెయిడ్ సబ్‌స్క్రిప్షన్‌లను కొనసాగిస్తున్నారు. టీవీలలో ఓటీటీలను వాడుతున్న వారి సంఖ్య 12.92 కోట్ల మంది ఉండగా, గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య 87 శాతం పెరిగింది. ముఖ్యంగా ఈ ఏడాది టీవీలలో ఓటీటీలకు కనెక్ట్ అయిన వారి సంఖ్య అత్యంత వేగంగా పెరిగింది. గతంలో మొబైల్‌లలో ఎక్కువమంది ఓటీటీ యాప్‌లను ఉపయోగించేవారు. ఆ ధోరణి ఇప్పుడు టీవీలలోనూ పెరిగింది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



# అభివృద్ధి.. సంక్షేమం..
# మాకు రెండు కళ్లు

- మా పాలనలో బంధు ప్రీతికి తావులేదు
- కొందరు అభివృద్ధి నిరోధకులుగా మారారు
- స్వార్థ రాజకీయాల కోసం ప్రగతిని అడ్డుకుంటున్నారు
- తెలంగాణ సమాజం వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ప్రజా పాలన దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

సాయుధ పోరాట స్ఫూర్తితో మొదలైన మన ప్రయాణం... ప్రపంచ వేదికపై తెలంగాణ జెండా ఎగిరే స్థాయికి చేరాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. "1948, సెప్టెంబరు 17... ఈ గడ్డపై రాచరికానికి ఘోరీ కట్టి.. ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం. అదే విధంగా డిసెంబరు 7, 2023.. స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరో మైలురాయి. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో.. మునుపటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచనలే ప్రామాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. తప్పులుంటే దిద్దుకుంటున్నాం." అని సీఎం పేర్కొన్నారు. 'ప్రజా పాలన దినోత్సవం' సందర్భంగా బుధవారం అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన - మిగతా 2లో



## మార్పు అవసరమే.. అసాధ్యమేమీ కాదు..


- రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన జరగాలి
- మార్పు జరుగుతుందన్న నమ్మకం ఉంది
- 'ప్యూ' సర్వేలో భారతీయుల మనోగతం
- 2025 జనవరి 8 – ఏప్రిల్ 26 మధ్య 'ప్యూ' సర్వే
- సర్వే కోసం 28,333 మంది అభిప్రాయాలు

3




## ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం

- బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు
- ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫోటోలు ఏర్పాటు
- ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్



## మరింత ఉత్సాహంతో
# పనిచేస్తా..

- 'జనశక్తి'కి కృతజ్ఞతలు: ప్రధాని మోదీ
- 'వికసిత్ భారత్' కలను సాకారం చేసే దిశగా మరింత ఉత్సాహం, అంకితభావంతో పనిచేయాలి
- మెరుగైన భారత నిర్మాణం కోసం మనమంతా కలిసి చేస్తున్న పనులకు దీవెనగా భావిస్తున్నాను
- మరోవైపు.. దేశవ్యాప్తంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు
- దేశవాసుల్లో అంతర్లీనంగా ఉన్న ఈ మంచితనమే సమాజాన్ని నిలబెడుతోంది.

3

# ఇది పొంతన లేని తీర్పు

- పిటిషనర్ల సందేహాలన్నీ నివృత్తి చేశాం
- రీవాల్యుయేషన్‌కు నిబంధనలు అనుమతించవు
- సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేయండి
- హైకోర్టు డివిజన్ బెంచ్‌లో టీజీపీఎస్సీ అప్పీలు




హైదరాబాద్

గ్రూప్–1 పరీక్ష నిర్వహణ, ఫలితాలకు సంబంధించి సింగిల్ జడ్జి పొంతన లేని తీర్పు వెలువరించారని హైకోర్టుకు టీజీపీఎస్సీ నివేదించింది. ఒకవైపు పునర్మూల్యాంకనం చేయాలని లేదా 8 నెలల్లో మళ్లీ పరీక్ష నిర్వహించాలని ఆదేశిస్తూ... లేకపోతే పరీక్షను రద్దు చేస్తామంటూ పరస్పర విరుద్ధంగా తీర్పు ఇచ్చారని పేర్కొంది. అభ్యర్థుల సంఖ్య, మూల్యాంకనం, వేర్వేరు హాల్‌టికెట్లు, పరీక్ష కేంద్రాల కేటాయింపు సహా పిటిషనర్లు లేవనెత్తిన అన్ని సందేహాలను నివృత్తి చేశామంది. తమ వాదనలను, - మిగతా 2లో

## బలపడుతున్న రూపాయి

- భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం
- రూపాయి బుధవారం ట్రేడింగ్‌లో భారీ లాభాలు నమోదు
- అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది.

# సమూలంగా మార్చేద్దాం

## సరికొత్త విద్యా విధానాన్ని తీసుకొద్దాం

- ఈ విధానం వచ్చే 25 ఏళ్ల వరకు దిశా నిర్దేశం చేసేలా ఉండాలి
- తెలంగాణ విద్యా విధానం ఖరారు కమిటీ సమావేశంలో సీఎం రేవంత్
- భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడల మేళవింపుతో బోధన సాగాలి
- ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కల్పించాలి
- నిరుపేదలకు మేలు జరగాలి.. అందరికీ సమాన అవకాశాలు ఉండాలి
- మేధావులు, విద్యావేత్తలు ఈ మేరకు సలహాలివ్వాలన్న ముఖ్యమంత్రి
- మౌలిక వసతులపై ఖర్చుకు ప్రత్యేక విద్యా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడి



హైదరాబాద్

రాష్ట్ర విద్యా విధానంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీన్ని సమూలంగా మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. సరికొత్త తెలంగాణ విద్యా విధానం తీసుకురావాలన్నది ప్రభుత్వ ఆలోచన అని వెల్లడించారు. ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారిలో జ్ఞానం కొరవడిందని, జ్ఞానం ఉన్న వారికి భాషలో పట్టు లేదని అన్నారు. ఈ రెండూ ఉన్న వారిలో నైపుణ్యం ఉండటం లేదని చెప్పారు. దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నప్పటికీ, ఆ స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగవ్వడం లేదని చెప్పారు. ఈ కారణంగా ఉద్యోగాలను సొంతం చేసుకోవడంలో యువత వెనుకబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడల మేళవింపుతో విద్యా బోధన సాగాలని, వచ్చే 25 ఏళ్ల వరకు విద్యా వ్యవస్థకు దిశా నిర్దేశం చేసేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని ఆకాంక్షించారు. - మిగతా 2లో

# ఆర్ఆర్ఆర్ అతి పెద్ద స్కామ్



- నేడు మీడియా ముందు బయటపెడతా
- పెద్దలవి కాపాడి, పేదల భూముల్ని కొల్లగొట్టేందుకే అలైన్‌మెంట్ మార్పు
- పేదల భూముల్ని లాక్కుంటే ఊరుకోం.. వికారాబాద్ రైతులను ఆదుకుంటాం
- చట్టప్రకారమే భూసేకరణ జరగాలి.. ఇష్టానుసారం లాక్కుంటే మరో ఉద్యమం
- తెలంగాణభవన్‌లో తనను కలిసిన వికారాబాద్ రైతులకు కేటీఆర్ భరోసా

# విద్యార్థులకు పుస్తకాలు, క్రీడా వస్తువులు అందజేత

-చౌటుప్పల్ ఎస్సైలు నర్సిరెడ్డి,అజయ్ భార్గవ్

-పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె శ్రీనివాస్

**చౌటుప్పల్.సెప్టెంబర్ 17. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, జై కేసారం గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్.ఆర్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ జై కేసారం యాజమాన్యం బుధవారం జై కేసారం గ్రామంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ డ్రాయింగ్ బుక్స్, డిక్షనరీలు, కాపీ రైటింగ్ బుక్స్, డైరీలు, ఆట వస్తువులు చెస్ బోర్డ్స్, రింగ్ బాల్స్, వాలీబాల్స్, వంటి ఆట వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చౌటుప్పల్ ఎస్ఐలు నర్సిరెడ్డి, అజయ్ భార్గవ్ లు పాల్గొని వారి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె శ్రీనివాస్ తో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సైలు నర్సిరెడ్డి,అజయ్ భార్గవ్ లు మాట్లాడుతూ... పుస్తకాలను, క్రీడా వస్తువులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు తోడ్పాటు అందిస్తున్న ఎస్ ఆర్ లేబరేటారిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారిని అభినందించారు. అనంతరం ఎస్ ఆర్ లాబరేటరీ కంపెనీ మేనేజర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... గ్రామస్తుల కోరిక మేరకు గత 13 సంవత్సరాల నుండి విద్యా వాలంటీర్లను నియమిస్తూ వారికి వేతన భత్యాలు చెల్లిస్తున్నామన్నారు. అభినందించారు విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులకు పుస్తకాలు, క్రీడా వస్తువులు అందించిన ఎస్సార్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కంపెనీ మేనేజర్ వెంకటేశ్వరరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏకే రమాదేవి, ఉపాధ్యాయులు జీ వెంకటేశం, ఏమ్సి చైర్మన్ దీప, మాజీ సర్పంచ్ కొర్పూరు సైదులు,గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్బంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది

**గట్టుప్పల్,ప్రభాతసూర్య 17** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గట్టుప్పల్ మండల కేంద్రంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గర్వంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి త్యాగం, కృషిని ప్రత్యేకంగా గుర్తుచేశారు. సర్దార్ పటేల్ గారు ఆపరేషన్ పోలో ద్వారా నిజాం పాలనలో ఉన్న ప్రిన్స్లీ స్టేట్స్ (రాజ్యములను) భారత ఐక్యతలో విలీన పరచి స్వాతంత్ర భారత్ నిర్మాణానికి అమూల్య సేవలు అందించిన మహానాయకుడని సభలో స్పష్టంగా పేర్కొన్నారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ, నిజాం పాలనలో ప్రజల జీవన పరిస్థితులు ఎంత దారుణంగా ఉండేది, ఆ నిరంకుశ పాలనను ధైర్యంగా ఎదుర్కొని స్వాతంత్ర భారతదేశాన్ని నిర్మించిన మహానేతల త్యాగాన్ని తరాల తరాలుగా మనం గుర్తు పెట్టుకోవాలి అని ఆహ్వానించారు. తెలంగాణ విమోచన దినాన్ని ప్రజాస్వామ్య ప్రతీకగా, సంక్షేమ ఆందోళనగా, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసే ప్రతిభగా భావించాల్సిన రోజు అని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొని ఉత్సాహభరితంగా ప్రసంగించారు.ప్రజలు జాతీయ జెండా పట్ల గర్వంతో కూడిన భావోద్వేగాలతో పాల్గొని స్వాతంత్ర త్యాగాల గొప్పతనాన్ని స్మరించారు.





# హైదరాబాద్ నిజాంను , రజాకార్లను తరిమి కొట్టిన వీరులకు వందనం....

హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ...

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని, హఫీజ్‌పేట్ డివిజన్, హఫీజ్ పేట్ గ్రామం చౌరస్తాలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ , మరియు హుడా కాలనీ లో బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి , హైదరాబాద్ నిజాంను , రజాకార్లను తరిమి కొట్టే అంతవరకు వీరోచిత పోరాటం చేసిన వీరులను స్మరించుకుంటూ విమోచన దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో , నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించక పోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే , బీఆర్ఎస్ , కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఎంఐఎం నాయకులకు వత్తాసు పలకడం, మైనారిటీ నాయకులకు భయపడి తెలంగాణ విమోచన దినోత్సవం జరపడం లేదు, రాష్ట్రంలో రానున్న బీజేపీ ప్రభుత్వంలో తప్పక అధికారికంగా నిర్వహిస్తుంది అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ సేవా పక్షం కన్వీనర్ , బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , బిజెపి సీనియర్ నాయకులు రమణయ్య ,బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , ప్రసాద్ పాత్రో , ప్రధాన కార్యదర్శి రాజు ,బీజేపీ నాయకులు సురేష్ , శ్రీనివాస్, నర్సింహ యాదవ్, రాజు యాదవ్, మహేష్ గౌడ్ , మల్లేష్ , రామచంద్ర యాదవ్, రామ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి - బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 17( ప్రభాత సూర్య ):** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయం ముందు పార్టీ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15వ తారీఖున స్వాతంత్రం వచ్చినా! నిజాం కబంద హస్తాలలోని హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనం కాలేదు ఆనాటి భారత ప్రభుత్వం హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయమని నిజాంను ఆదేశించగా! దానికి సమాధానంగా నిజాం చివరి రాజైన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ హైదరాబాద్ సంస్థానం పూర్తి స్వతంత్ర దేశంగా ఉంటుందని, అంత అవసరమైతే ఈ సంస్థానాన్ని పాకిస్థాన్లోనైనా విలీనం చేస్తాను కానీ భారతదేశంలో ఎట్టి పరిస్థితుల్లో కలపబోనని తేల్చి చెప్పడంతో ఆనాటి కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ ఆపరేషన్ పోలో నిర్వహించి 1948 సెప్టెంబర్ 17 నాడు దాదాపు 13 నెలల తర్వాత హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసుకోవడం జరిగింది. అప్పుడు మాత్రమే ఇక్కడి ప్రజలు పీడితులుగా నిజాం నిరంకుశత్వాన్ని అనుభవిస్తూ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న హైదరాబాద్ సంస్థన ప్రజలకు నిజమైన స్వేచ్ఛ స్వాతంత్రాలు లభించినాయని అయన అన్నారు,అనంతరం భారత యుగపురుషుడు,భరతమాత ముద్దుబిడ్డ, ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెడుతూ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గోధుమపిండికి కూడా గతి లేని పాకిస్తాన్ తో తలబడే పరిస్థితిలో ఉన్న దేశాన్ని ఇవాళ అగ్రరాజ్యమైన అమెరికాను సైతం తన పరిపాలనాదక్షతతో ప్రపంచ దేశాల మద్దతుతో అగ్రరాజ్యం అమెరికాను గడగడలాడిస్తూ పరిపాలన చేస్తున్నటువంటి మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలోని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి జిల్లా నాయకులు భాస్కర నరసింహ వంగరి రఘు సంపతి సుధాకర్ రెడ్డి ఎలిజాల శీను బూస శీను ఊడుగు నాగరాజు గౌడ్ బద్దం యాదయ్య గౌడ్ గూడూరు మంజునాథ్ రెడ్డి సుర్వి లింగస్వామి గౌడ్ పాలకుర్ల లింగస్వామి గౌడ్ అచ్చిని రవి అంతటి శ్రీనివాస్ గౌడ్ అచ్చిని ప్రవీణ్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## గన్ పార్క్ లో హైదరాబాద్ విముక్తి దినోత్సవంలో పాల్గొన్న టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

? తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

నిజాం నిరంకుశ పాలనలో అసువులు బాసిన వారికి నివాళులు ? కోలిపాక లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 17( ప్రభాత సూర్య ):** నిజాం నిరంకుశ పాలనలో ఎంతో మంది అమాయకులు చిత్రహింసలకు, హత్యలకు, స్త్రీలపై అత్యాచారాలు అమాయక ప్రజలను బానిసలుగా మగ్గిన బహుజనులు విసిగి వేసారిన బహుజనులు పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన వారిని అనిచివేయడం ఇలా అనేక ఘోరలకు పాల్పడటం చేత ప్రజల్లో నిజాం ప్రభుత్వంపై వ్యతిరేకత రావడం కేంద్ర ప్రభుత్వం 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చిందని రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు గుర్తుచేశారు. హైదరాబాద్ అసెంబ్లీ గన్ పార్క్ దగ్గర అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి హైదరాబాద్ విముక్తి దినోత్సవం బుధవారం జరుపుకున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజక , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్,రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు పొలాస సాయి కుమార్ ,కల్లకుంట బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని

భూబాధితులు రాస్తారోకోలు



**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 17( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం, మండలంలో త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని నిర్వాసిత రైతులు ఆందోళనకు దిగారు. పుట్టపాక దేవి రెడ్డి బంగ్లా, గుడిమల్కాపురం, చిమిరియాల గ్రామాల భూబాధితులు రాస్తారోకోలు నిర్వహించారు. పాత అలైన్మెంట్ ప్రకారమే రోడ్డును ఏర్పాటు చేయాలని ప్రైవేట్ కంపెనీదారుల ప్రయోజనాల కోసమే అలైన్మెంట్ మార్చినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరులో ఘనంగా విశ్వకర్మ జయంతి




**మద్దూర్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో సెప్టెంబర్ 17 సందర్భంగా విశ్వకర్మ జయంతిని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మద్దూర్ మున్సిపాలిటీలో మొదటిసారిగా ఇంత పెద్ద ఎత్తున స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని నిర్వహించడం . ఎంతో సంతోషంగా ఉందని స్వర్ణకార సంఘం నాయకులు మాట్లాడుతూ అన్నారు. పూజ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు మోనేష్ చారి, రవీంద్రనాచారి, జెయింట్ సెక్రెటరీ ఆనంద్ కుమార్ చారి, సత్యనారాయణ చారి, అశోక్ గౌడ్, గోవిందు, బాలచందర్ గౌడ్, దాదా, కృష్ణమాచారి, ప్రసాద్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పుట్టిన రోజు సందర్భంగా యోగా చిన్నారులతో వేడుకలు

చిన్నారులలో యోగా ఆవశ్యకతను చాటి చెప్పిన సంతోష్ గౌడ్




**గండిపేట్ : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్ మరియు యోగా గురువు మందీప్ కౌర్ ఆధ్వర్యంలో యోగ చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సేవా తపన, దేశ అభివృద్ధికి చేస్తున్న కృషి అందరికీ ఆదర్శనీయమైనది. చిన్నారులు ఆరోగ్యంగా, క్రమశిక్షణతో పెరగాలని, యోగా వంటి మంచి అలవాట్లు వారిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, మందీప్ కౌర్, భరత్, విజయ్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ వీరులను స్మరించుకోవాలన్న అకాడమీ డైరెక్టర్ పిలుపు





**గండిపేట్ : సూర్యా ప్రతినిధి** తెలంగాణ పోలీస్ అకాడమీలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, ఐ పి ఎస్ , ముఖ్య అతిథిగా హాజరై రాణి రుద్రమ దేవి ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరుపుకోవడం ద్వారా ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించిందని, తెలంగాణ ఉద్యమంలో అనేకమంది ప్రాణాలు అర్పించారని, ఆ త్యాగాల ఫలితమే ఈ రోజు సాధ్యమైందని అన్నారు. దొడ్డి కొమరయ్య వంటి వీర త్యాగులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. అభిలాష బిష్ట్ మరింతగా మాట్లాడుతూ, 1947లో భారత్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత కూడా హైదరాబాద్ నిజాం పాలనలోనే కొనసాగిందని, అనంతరం 1948 సెప్టెంబర్‌లో ఆపరేషన్ పోలో ద్వారా భారతదేశంలో కలిసిందని గుర్తుచేశారు. ఇది తెలంగాణ ప్రజలకు ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిందని చెప్పారు. అప్పటి నుండి ఈ రోజు ప్రజలకు న్యాయం, సమానత్వం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ జాయింట్ డైరెక్టర్ డి. మురళీధర్, ఐ పి ఎస్, డిప్యూటీ డైరెక్టర్లు ఎన్. వెంకటేశ్వర్లు, శ్రీరామామూర్తి, కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు జి. వెంకట్రావు, వి. శ్రీనివాస్ రెడ్డి, పి.సి.వి. రమణ, వి. శ్రీనివాస్ రావులతో పాటు ఇండోర్, ఔట్డోర్ డీఎస్పీలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే

– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 17( ప్రభాత సూర్య ):** భూమికోసం, భుక్తి కోసం కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం దొరలకు, జాగిర్దారులకు, నిజాంప్రభువు ప్యూడల్ పాలనకు వ్యతిరేకంగా భూమి పంచాలనీ, సబ్బండకులాలు వెట్టిచాకిరీ నుండి విముక్తి కావాలనీ, మహిళలపై లైంగికదాడులు అంతం కావాలనీ రాచరిక విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటపు వారసులు కమ్యూనిస్టులేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా తెలిపారు. బుధవారం పోచంపల్లి మండలం పిల్లాయపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా కళ్లెం వీరారెడ్డి, బీరెడ్డి రాంరెడ్డి, కొమ్ము వెంకయ్య, కోమ్మన పెంటయ్య, వడ్ల యాదగిరి, గోశిక వెంకటయ్య, చింతపట్ల మల్లయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఈ పోరాటంలో పదిలక్షల ఎకరాల భూమి పేదలకు పంచ్చబడిందని, 3000 గ్రామాలలో ప్రజలు విముక్తి చెందారని, గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈపోరాటం ప్రశంసలందుకున్నదని తెలిపారు. ఈ ప్రభావంతోనే స్వతంత్ర భారత దేశంలో అనేక కౌలుదారీ చట్టాలు, భూ సంస్కరణలు చట్టం తీసుకురావడం పాలకవర్గాలకు తప్పనిసరి అయిందని అన్నారు. ఇప్పుడు బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులు సాయిధ పోరాట చరిత్రను ముస్లిం రాజులు దించడానికి హిందువులు పోరాడారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సాయుధ పోరాటంలో అన్ని కులాలు అన్ని మతాల సంబంధించిన ప్రజలు ఐక్యంగా భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపారని చరిత్ర తెలియని బిజెపి, ఆర్ఎస్ఎస్ చరిత్రని వక్రీకరిస్తున్నారని ఉన్నారు. ఈ మతోన్మాద బిజెపి తప్పులను ప్రజలు తిప్పి కొట్టాలని నర్సింహ పిలుపునిచ్చారు. సిపిఎం డివిజన్ మాజీ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు అనేక భూ పోరాటాలు నడిపి పేదలకు భూమి పంచారని, అందరికీ చదువు రావాలని ఉద్దేశంతో రాత్రి పాఠశాలలు పెట్టి ప్రజలను చైతన్యవంతం చేశారని, కులవివక్ష సామాజిక అనిచివేతకు వ్యతిరేకంగా వెట్టిచాకిరి రూపుమాపడం కోసం తమ ప్రాణాలను కూడా



తృణప్రాయంగా అర్పించారని చెప్పారు. వారి యొక్క స్ఫూర్తిని కొనసాగిస్తూ మరో మారు భూ పోరాటాలను ప్రజలు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, ప్రసాదం విష్ణు, అందెల జ్యోతి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ నాయకులు బాత్క బిక్షపతి, నర్సింహ, పగిళ్ల మల్లారెడ్డి, కంజర్ల అశోక్, అందెల అశోక్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వియోచన దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ హుడా కాలనీ వద్ద బీజేపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానికులతో కలసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

## బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**చౌటుప్పల్.సెప్టెంబర్ 17. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో బుధవారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తం భారత జవాన్లకు అవసరపడే విధంగా పంపించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనను చూసి ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నారని,భారత్ ను విశ్వ గురువుగా నిల్పడమే తన ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్న నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శగా చంద్రశేఖర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా నాయకులు రమణ గోని శంకర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, పట్టణ మండల అధ్యక్షురాలు కడారి కల్పన, కైరం కొండ అశోక్, బీజేవైఎం మండలం అధ్యక్షులు పబ్బు వంశీ గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఉడుగు యాదయ్య, పాలకూర్ల జంగయ్య, బత్తుల జంగయ్య, కయితీ రమేష్, దుర్గా కృష్ణ, మునుగాలా రాజశేఖర్ రెడ్డి అన్నెపల్లి శ్రీకాంత్ రెడ్డి, మునుగాలా తిరుపతి రెడ్డి, అలె చిరంజీవి, ఒరుగంటి భాను, ఉడుగు వెంకటేష్, పందుల శరత్,చింతపల్లి వినయ్, పూర సృజన్, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.


## సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో భూ పోరాటాలను, మతోన్మాద వ్యతిరేక పోరాటాలను ఉధృతం చేద్దాం...

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు
యం.డి జహంగీర్ పిలుపు



**భువనగిరి, సెప్టెంబర్ 17( ప్రభాత సూర్య):** భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన అమర వీరుల స్ఫూర్తితో భూమిలేని పేదలకు భూమి కోసం, ప్రజల బతుకులతో చెలగాటమాడుతూ ప్రజలను విభజించుతున్న మతోన్మాదులకు వ్యతిరేరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా భువనగిరి ప్రాంత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ రావి నారాయణరెడ్డి విగ్రహానికి, స్తూపానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు కుల మతాలకతీతంగా భూసాములు, జాగిర్దారులు, రజాకార్లకు వ్యతిరేకంగా భూమి, బుక్తి, విముక్తి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దున్నే వాడికి భూమి కావాలని పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయని తెలిపారు. రావి నారాయణరెడ్డి కూడా తనకున్న 500 ఎకరాల భూమిని పేదలకు పంచాడని, సాయుధ పోరాటంలో పేదల పక్షాన పోరాడి ప్రజలకు అండగా నిలిచాడని తెలిపారు. సాయుధ పోరాటం ద్వారా తెలంగాణ ప్రాంతం అన్ని విధాలుగా ఆత్మగౌరవంతో ప్రజలందరూ తల ఎత్తుకొని జీవిస్తున్నారని తెలిపారు. ఈ పోరాట స్ఫూర్తి ఆనాడు ఎర్రజెండా నాయకత్వంలో కొనసాగిందని చెప్పారు. బిజెపి సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లిం కొట్లాటగా చూపిస్తుందని ఈ కుట్రాలను ప్రజలందరూ అర్థం చేసుకొని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కళ్లెం లక్ష్మీనరసయ్య, జిట్ట అంజిరెడ్డి, నందనం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్ధిరాజు, నాయకులు సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, కంబాలపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలలో పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి చారి




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** విశ్వకర్మ జయంతి సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ మరియు బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి బిహెచ్ఇఎల్ టౌన్షిప్ లోని శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయం లో జరిగిన విశ్వకర్మ జయంతి వేడుకలలో పాల్గొనడం జరిగింది, విద్యుత్ నగర్ ఎమ్ఐజి కాలనీలో శ్రీ గోవిందమాంబ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి పూజ మహోత్సవంలో పాల్గొని అన్న ప్రసాదం కొరకుకొరకు 10,121 రూపాయలు ఇవ్వడం జరిగింది, లింగంపల్లి శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం లో జరిగిన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో పాల్గొనడం జరిగింది, తెల్లాపురంలో శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవంలో పాల్గొనడం జరిగింది, గుల్మోహన్ పార్క్ లో విశ్వకర్మ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన విశ్వకర్మ పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, సంగారెడ్డి క్రాస్ రోడ్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం సంగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ మద్విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం లో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమాలలో సునంద కృష్ణమూర్తి, సాయి వెంకట హర్ష,రాజేందర్ చారి మరియు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని, శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ బీరప్పగుడి వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ విమోచన చరిత్రను స్మరించుకుంటూ, ఆ కాలంలో రైతులు, మహిళలు, ప్రజలు నిఖార్సైన ధైర్యంతో నిజాం దోపిడీ, అణచివేతలకు ఎదిరించి పోరాడిన త్యాగాలను గుర్తుచేసుకున్నారు. నిజాం పాలనలోని అన్యాయాలు, పీడనలు, సాయుధ దళాల అణచివేతకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన ఉద్యమం ఫలితంగానే ఈ నేల విముక్తి పొందిందని బీజేపీ మాజీ అధ్యక్షులు రాజు శెట్టి కురుమ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అమర వీరుల త్యాగాలను నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ




**గండిపేట్ : సూర్య ప్రతినిధి** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌కు చెందిన ఇద్దరికి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందజేశారు. ఇందులో భాగంగా, అనారోగ్యంతో బాధపడుతున్న పాండుకు రూ. 5 లక్షల ఎల్ఓసీ ని, మరొక లబ్ధిదారుడు భానుప్రసాద్‌కు రూ. 60 వేల చెక్కును ఆయన స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, సురేష్ గౌడ్, సంగారెడ్డి, టిల్లు, రాజు, అజయ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఆర్థిక సాయం పొందిన పాండు, భానుప్రసాద్‌లు ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.....

## శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీలోని శ్రీ గాయత్రీ విశ్వకర్మ శివాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుని శ్రీ యజ్ఞమహోత్సవములో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఆలయ ఆవరణలో అసంపూర్తిగా ఉన్న కమిటీ హాల్ పనులను సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరలో ప్రారంభించి పూర్తిచేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విశ్వకర్మ దేవాలయ కమిటీ అధ్యక్షురాలు రమాదేవి, అధ్యక్షులు రాజేశ్వర చారి, ఫౌండర్స్ రాజేష్ చారీ, బీష్మ చారీ, ఉపాధ్యక్షులు నరసింహ చారీ, ఆశా కుమారి, శ్రీకాంత్ చారీ, నాగాబ్రమ్మం, సలహాదారులు నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి రాములు చారీ, సత్యనారాయణ, భరత్ కుమార్ చారీ, సాయికృష్ణ, కోటయ్య, కళ్యాణి, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం.....




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ పుట్టిన రోజు సందర్భంగా అఖిల్ భారతీయ తేరాపంత్ యువక్ పరిషత్ శాఖ మరియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ యాదవ్ సహకారంతో ఉచిత రక్తదాన శిబిర నీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పాల్గొనీ మాట్లాడుతూ...ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రపథన నిలిపిన భారత ప్రధాన శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది అని తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలు మునుముందు ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని తెలుపుతూ నిర్వాహకులను రవికుమార్ యాదవ్ అభినందించారు. రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు విధిగా రక్తదానం చేసిప్రాణాపాయమున్నవారికి సహకరించాలని తెలుపుతూ గురువారం కూడా రంగారెడ్డి జిల్లా అర్బన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మియాపూర్ ఆర్ బీ ఆర్ కాంప్లెక్స్ వద్ద మెగా రక్తదాన శిబిరం ఉంటుందని ఆ కార్యక్రమంలో మీరందరూ పాల్గొనవలసిందిగా కోరారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,అభిషేక్, సుమన్, ఆదేశ్, అభిషేక్, విశాల్, సుభాష్, విమల్ , రాహుల్ ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్.సెప్టెంబర్ 17. ప్రభాత సూర్య:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో పలు సేవా కార్యక్రమాలను భాజాప నాయకులు నిర్వహించారు. భాజపా నాయకులు కేక్ కట్ చేసి నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్లను అందజేశారు.తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని చౌటుప్పల మున్సిపాలిటీ లో త్రివర్ణ పతాకం ఎగురవేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అప్పటి రజాకార్ల దురగాతాలను కల్లారా చూసిన స్వాతంత్ర సమరయోధులు బొడ్డు నరసింహారెడ్డి(96), గర్దాసు శ్రీరాములు (95) లను చౌటుప్పల్ మున్సిపల్ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి చొరవతో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా బీజేవైఎం చౌటుప్పల ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరంలో చౌటుప్పల మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అలాగే మున్సిపల్ పరిధిలోగల అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో





మున్సిపల్ సీనియర్ నాయకులు కాసుల వెంకటేశం గౌడ్ సరస్వతి దంపతులచే సుమారు 600 మంది అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో పాలుపంచుకున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా మాజీ గుజ్జుల సురేందర్ రెడ్డి, సేవా పక్వాడ్ - 2025 కన్వీనర్ ఆలే బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ దిండు భాస్కర్, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు కట్ట కృష్ణ, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, ఊడుగు వెంకటేశం గౌడ్, బత్తుల జనార్ధన్ గౌడ్, కడారి ఐలయ్య యాదవ్,ఊదరి రంగయ్య, తడక సురేఖ, చికూరి వెంకటేశం, కడవేరు పాండు, కొండాపురం దుర్గయ్య, గోశిక పురుషోత్తం, మున్సిపల్ జనరల్ సెక్రెటరీలు బుడ్డ సురేష్, తోకల సాయికుమార్, బీజేవైఎం మున్సిపల్ కన్వీనర్ వరగంటి భాను ప్రకాష్ గౌడ్, మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండెబోయిన వేణు యాదవ్, రమాకాంత్, పర్నే శేఖర్ రెడ్డి, ఎ.మల్లేశం, బంగారు రమేష్, రాజశేఖర్ గౌడ్, కె.వెంకట్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, కడ్తాల శ్రీను,బోల్లెమోని శ్రీశైలం, సిలువేరు సురేష్, కనకాచారి,బి లింగస్వామి, బి గణేష్,రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవానికి కంచి మహేందర్ ఆధ్వర్యంలో పెరేడ్ గ్రౌండ్ కి బయలుదేరిన బీజేపి శ్రేణులు



**బాలానగర్, సెప్టెంబర్ 17 (ప్రభాత సూర్య) :** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జింఖాన పరేడ్ గ్రాండ్ లో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ డివిజన్ నుండి బీజేపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో భారీగా శ్రేణులు తీరని వెళ్ళారు. ఈ నేపథ్యంలో మంచి మహేందర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిన రోజని కానీ సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవమని జరుపుకోవడం సిగ్గుచేటు అని తెలిపారు. ఎం ఐ ఎం వారి మెప్పుకోసమే ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం లేదని విమర్శించారు. నైజాం పాలకుల నుండి విముక్తి కలిగిన ఈ రోజుని తెలంగాణ ప్రజలందరూ జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, డాక్టర్ కిరణ్, యాదగిరి శివరంజని బీజేపీ నాయకులు కార్యకర్తలు తీరని వెళ్ళారు.

## రైతాంగ పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలది

-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్




**చౌటుప్పల్.సెప్టెంబర్ 17. ప్రభాత సూర్య :** వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా భువనగిరి నుండి బస్సు యాత్ర ద్వారా బుధవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రానికి విచ్చేసి చాకలి ఐలమ్మ, కామ్రేడ్ ధర్మ బిక్షం విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎండి జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ... స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని మత ఘర్షణగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆనాడు నైజం నవాబు కాలంలో తెలంగాణ పల్లెల్లో భూస్వాములు, జాగిర్దారులు, జమీందారులు చేస్తున్న దోపిడీలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అన్ని వర్గాల ప్రజలను కుల మతాలకు అతీతంగా సాయుధ రైతాంగ పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని అన్నారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ.. దున్నే వాడికి భూమి కావాలని, భూస్వాముల దగ్గర ఉన్న భూములను గుంజుకుని వేల ఎకరాలు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదేనని అన్నారు. వెట్టి చాకిరి పోవాలని సబ్బండ జాతులతో పాటు వృత్తిదారులను ఐక్యం చేసి పోరాడిన చరిత్ర ఎర్రజెండాదని అన్నారు. నాటి పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు యోధులు ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మాటూరు బాలరాజు, వెంకటేష్, బూరుగు కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు,ఎండి పాషా, గోశిక కరుణాకర్, బండారు నరసింహ, పల్లె మధు,బాదరాజు దశరథ, బత్తుల దాసు,కొండ శ్రీశైలం,చింతల సుదర్శన్, అంజిరెడ్డి,బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామ చంద్రస్వామి తిరు కళ్యాణమహోత్సవం

స్వామివారి కల్యాణంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రభాత సూర్య)** కూకట్ పల్లి లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామివారి తిరు కళ్యాణమహోత్సవం సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజయ్య బండి రమేష్ ను శాలువాతో సత్కరించారు. స్వామివారి కల్యాణంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఆలయ కమిటీ సభ్యులు మేకల సుదర్శన్, ఏ ఎం సి చైర్మన్ పుష్పరెడ్డి,



బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, తూము సంతోష్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, గాదె శివ చౌదరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# రాసాల జయంత్ సాగర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన





- మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 17( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్ కుమారుడు జయంత్ సాగర్ మరణించగా.. వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఎంతో భవిష్యత్తు ఉన్న జయంత్ సాగర్ అకాల మరణం చెందడం బాధాకరమని, అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ విమోచన దినోత్సవం



**నల్గొండ సెప్టెంబర్ 17 ప్రభాత సూర్య** సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవాన్ని బుధవారం నల్గొండలో ఘనంగా నిర్వహించారు. స్థానిక క్లాక్ టవర్ సెంటర్లో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ అనంతరం జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది వీరోచిత పోరాటం ఫలితంగా నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని చెప్పారు. సాయుధ రైతాంగ పోరాటాలతో, గెరిల్లా యుద్ధాలతో నిజాంకు వ్యతిరేకంగా సాగిన పోరులో ఎంతో మంది అమరులయ్యారని చెప్పారు. నాటి ఉద్యమాలు, అమరుల త్యాగాల స్ఫూర్తితో చేపట్టిన మలిదశ తెలంగాణ ఉద్యమంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామనీ చెప్పారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళుతూ ప్రభుత్వాలు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. జలసాధన సమితి అధ్యక్షులు ఉశ్యర్ల సత్యనారాయణ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటం చేసిన గడ్డ ఇదని చెప్పారు ఈ సందర్భంగా అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోముల క్రాంతి యాదవ్, కంజార శ్రీను, మేది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ వియోచన దినోత్సవ వేడుకలు...



**మాదాపూర్ ప్రభాత సూర్య :** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మాదాపూర్ లో నీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాదాపూర్ లో నిజాం పాలకుల నుంచి విముక్తి పొంది విశాల భారత దేశంలో విలీనమైన విమోచన దినోత్సవం ఐక్యత ను ప్రతి బింబించే తెలంగాణ వియోచన దినోత్సవ పురస్కరించుకొని విలీనానికి కారకులైన భారత దేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మరించుకుంటూ పిల్లల లో నవ తెలంగాణ విద్య ద్వారా నే సాధ్యం అని ఉత్తేజితులనుచేయడం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు ఈ సందర్భంగా తెలియజేశారు. జాతీయ పతాక ఆవిష్కరణ గావించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుధారాణి, లీలా దేవి, బాల మణి, రాజ గోపాల్ రెడ్డి, ప్రసాద్, మాధవి, సారిక పాల్గొన్నారు .

## రాసాల జయంత్ సాగర్ మృతి బాధాకరం

వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి




**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 17( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాసాల వెంకటేష్ కుమారుడు జయంత్ సాగర్ మంగళవారం రోజున మృతి చెందాడు. వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరమార్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, అందె యాదయ్య, రత్తిపెల్లి యాదయ్య, చిలువేరు అంజయ్య, చిలుకూరి శీను, రాచకొండ రమేష్ బాబు, దూసరి వెంకటేష్ గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు గౌడ్, అంతటి స్వామి గౌడ్, మారగోని శంకర్ గౌడ్, బద్దుల మురళి, పెద్దగోని కృష్ణయ్య, గుండమల్ల బాలకృష్ణ, రిపోర్టర్ సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు....



**మియాపూర్ ప్రభాత సూర్య :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా పక్షంలో భాగంగా మియాపూర్ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా డివిజన్ లో ఆర్ బీ ఆర్ అపార్ట్మెంట్ దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం అలాగే భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75 సంవత్సరాల జన్మదిన కార్యక్రమా న్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా విమోచన దినాన్ని పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ నుండి సికింద్రాబాద్ ఫేర్రేడ్ గ్రౌండ్ కు భారీగా జనాల సంఖ్యతో బయలుదేరారు. బస్ కన్వీనర్ గుండె గణేష్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో సేవా పక్షం కన్వీనర్ మియాపూర్ డివిజన్ నల్లూరి పట్టాభిరామ్ కో కన్వీనర్ లు చందు మన్యం ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా రాజ్య మల్ల నాగేశ్వర్ గౌడ్ రాఘవేంద్రరావు జిల్లా సెక్రెటరీ మాణిక్యరావు సీనియర్ నాయకుడు విజేందర్ సింగ్ పీ నాగులు రత్నకుమార్ ప్రభాకర్ రవీందర్ నాయక్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు జె శ్రీనివాస్,కే ప్రసాద్ బీజేవైఎం ఎస్ఎస్ సీటీ మహిళా ఓబీసీ మోర్చాలకు సంబంధించిన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదర్ నగర్ లో ఘనంగా విశ్వకర్మజయంతి వేడుకలు....



విశ్వకర్మ చిత్రపటానికి పూజ చేస్తున్న హైదర్ నగర్ విశ్వకర్మ సంఘం సభ్యులు....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ప్రపంచపు తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా పేరొందిన విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు బుధవారం హైదర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు.స్థానిక హనుమాన్ దేవాలయంలో విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఏ మేరకు అయ్యప్ప విశ్వకర్మ, ప్రభాకర్ విశ్వకర్మ లు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘం సభ్యులు సునీల్ విశ్వకర్మ, శ్యామ్ విశ్వకర్మ, సురేష్ విశ్వకర్మ, నాగప్ప విశ్వకర్మ, ఓంకార విశ్వకర్మ, బి. అశోక్,మారుతి విశ్వకర్మ, రాజు విశ్వకర్మ, జగన్నాథ్ విశ్వకర్మ, రఘు విశ్వకర్మ, మహదేవ్ విశ్వకర్మ ఏ.అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓవరం

శేరి సతీష్ రెడ్డి చొరవతో అనారోగ్యంతో ఉన్న మహిళకు ఆర్థిక సహాయం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రభాత సూర్య) :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం, కేపీహెచ్బీ వాస్తవ్యులు నడింపల్లి కనకదుర్గ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆర్థిక స్తోమత లేని కనకదుర్గ భర్త ఎన్.సత్యనారాయణ రాజు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ని ఆశ్రయించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చొరవతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం రూ. 57,500 లను మంజూరు చేసింది. ఈ చెక్ ను శేరి సతీష్ రెడ్డి తమ క్యాంప్ కార్యాలయంలో సత్యనారాయణ రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన సతీష్ రెడ్డి సహాయానికి, ప్రభుత్వానికి సత్యనారాయణ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 114 డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్,115 డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మేకల మైకల్, రేష్మ, రాజు, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, అంజిరెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు

ప్రధానమంత్రి పుట్టిన రోజు
సందర్భంగా సేవాపక్షం కార్యక్రమాలు
భాజపా మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్

**చౌటుప్పల్. సెప్టెంబర్ 17. ప్రభాత సూర్య :** భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన పురస్కరించుకొని బుధవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సేవాపక్షం కార్యక్రమాలను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం వితరణ,సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో పతాకావిష్కరణ, శివాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేరు మీద అర్చన కార్యక్రమం,విశ్వకర్మ జయంతి ఉత్సవ కార్యక్రమాలలో పాలుపంచుకోవడం, యువ కార్యక్రమంలో పాల్గొనడం అనంతరం అమ్మానాన్న అనాధాశ్రమంలో అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి,



తాటిపాముల శివ కృష్ణ గౌడ్, దూడల బిక్షం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కాసుల వెంకటేశం గౌడ్, పాలకూరల జంగయ్య గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, చినుకుని మల్లేష్ యాదవ్, ఉడుగు



వెంకటేశం గౌడ్, కాయితీ రమేష్ గౌడ్,దుర్క కృష్ణ, మునగాల తిరుపతిరెడ్డి, మునగాల మహిపాల్ రెడ్డి, కట్ట కృష్ణ, దిండు భాస్కర్ గౌడ్, పబ్బు వంశీ, పొట్ట బతిని బాలరత్నం, ఎన్నంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మునగాల రాజశేఖర్ రెడ్డి, గడ్డం నరసింహ, పులిగిల్ల శ్రీనివాస్ చారి, పర్ని శ్రీనివాస్ రెడ్డి,నూనె సహదేవ్, అల్మాస్పేట గౌతమ్, కర్నాటి శివప్రసాద్ గౌడ్,తడక సురేఖ, బర్మ నాగరాణి, గోశిక పురుషోత్తం, ఊర సృజన్, తేలుకుంట్ల శ్రీధర్, బత్తుల మహేష్, బద్దం రవీందర్, జాల మల్లేష్ యాదవ్, పందుల శరత్ గౌడ్, వినయ్ రెడ్డి, నగేష్, భారతీయ భారతీయ యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## మల్లన్న పార్టీ పేరు టీఆర్ పీ

**హైదరాబాద్ :** తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. తన పార్టీకి 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అనే పేరును ఖరారు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించి ప్రజల ముందుకు తెచ్చారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా పరిచయం చేశారు. పార్టీ జెండాను రెండు రంగులతో రూపొందించారు. జెండా పైభాగంలో ఎరుపు రంగు, కింది భాగంలో ఆకుపచ్చ రంగు ఉన్నాయి. తీన్మార్ మల్లన్న అసలు పేరు చింతపండు నవీన్ కుమార్. ఆయన మొదట జర్నలిస్ట్‌గా పని చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. రాజకీయ ప్రవేశం 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం పోటీ చేసి ఓటమిపాలయ్యారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం







**చౌటుప్పల్. సెప్టెంబర్ 17. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండలం కేంద్రంలోని తాహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మండల తాహసిల్దార్ వీరాబాయి, ఆర్డిఓ వి శేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# నేపాల్ తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమేస్తారు

**హైదరాబాద్ :** కాంగ్రెస్‌ను మరోసారి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టార్గెట్ చేశారు. యువతను ఉద్యోగాల పేరుతో మోసం చేసిందన్నారన్నారు. తెలంగాణ లిబరేషన్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని గన్ పార్క్ అమరవీరుల స్థూపానికి నిరుద్యోగ యువతతో కలిసి నివాళులు అర్పించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకో లేదని, యువతను మోసం చేసిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు సంచలనాత్మకంగా మారాయికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, గ్రూప్-1, గ్రూప్-2 తదితర పోటీ పరీక్షల ద్వారా యువతకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ, మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి, కేవలం 50 వేల నియామకాలు మాత్రమే చేపట్టారని అన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలు వచ్చి మాకు న్యాయం జరుగుతుందని నిరుద్యోగులు భావించారు.. కానీ అనుకున్న స్థాయిలో 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో 30 లక్షల మంది ఉద్యోగాల కోసం కోరుకుంటున్నారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువతకు "నేను మీతో ఉంటాను, మీ కలలు, ఆశల కోసం మద్దతుగా నిలుస్తాను. మీరు నిరాశ పడకండి" అని హామీ ఇచ్చారు. "నిరుద్యోగులకు ఓ అన్నలాగా అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. టీజీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని.. చర్యలు తీసుకోవాలని





డిమాండ్ చేశారు. ఈ అవకతవకలు సరి చేయకపోతే యువత తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెచ్చరిక జారీ చేశారు. "యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదు. నేపాల్‌లో యువత తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని కూల్చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. యువతతో పెట్టుకున్న ప్రభుత్వాలేవీ మనుగడ సాధించలేదు. నేపాల్ తరహాలో యువత తిరగబడి మన ప్రభుత్వాన్ని కూల్చేయడం ఖాయం" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం జాగ్రత్తగా ఉండాలని, ఉద్యోగాల భర్తీలో హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి ఇవ్వలేదని రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ప్రభుత్వానికి, రేవంత్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఇప్పుడు నేరుగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమయింది. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఈ ఆరోపణలపై ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. రాజగోపాల్ రెడ్డిపై తనకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. క్రమశిక్షణా కమిటీ సుమోటోగా తీసుకుంటుందేమోనన్నారు.

# మహిళ ఆరోగ్యంతోనే దేశ అభివృద్ధి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** మహిళ ఆరోగ్యంగా ఉంటేనే తన కుటుంబం తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.స్వస్త్ నారి- స్వశక్త్ పరివార్ అభియాన్, 8వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను దేశంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనూ ఈ వర్చువల్ ప్రారంభోత్సవం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా బుధవారం నుండి వచ్చే నెల రెండు వరకు అన్ని జనరల్ ఆసుపత్రుల్లో క్యాంపులు నిర్వహించి మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారు. ప్రారంభ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళ తన ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో జిల్లాలో, ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని రెండేళ్ల క్రితమే ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 13 సంవత్సరాలు దాటిన బాలికలు మొదలుకొని మహిళలందరికీ 50 రకాల 50వేల రూపాయలు ఖరీదు చేసే ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ జిల్లాలో 85 శాతం మందికి పరీక్షలు పూర్తయ్యాయని అన్నారు. ఈ పరీక్షల ద్వారా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నయం చేసే అవకాశం ఉంటుందని అన్నారు. మహిళలను చైతన్యం చేసే శుక్రవారం సభ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని తెలిపారు. గర్భిణీలకు ఏఎంసీ పరీక్షలు, టీఫా స్కానింగ్ వంటి విషయాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో పోషణ మాసం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని



తెలిపారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎన్ఆర్ సి సెంటర్ కు తీసుకొచ్చి ఒకసారి పరీక్ష చేయించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది రోగులకు ఎల్లవేళలా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గర్భిణీలకు వైద్య పరీక్షల గురించి తెలిపే ఎన్సీపీ కార్డులను అందజేశారు.అనంతరం క్రిటికల్ కేర్ విభాగంలోని ఐసియు వార్డులను సందర్శించారు. ఇక్కడ రోగులకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సదరం క్యాంప్ ను పరిశీలించారు. సదరం సర్టిఫికెట్ల జారీ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో గోగుల అటెండర్ ల కోసం నిర్మిస్తున్న నూతన షెడ్ ను, క్యాంటీన్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జి జి హెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ పై ఇంటింటి సర్వే



**మర్రిగూడ సెప్టెంబర్ 17 (ప్రభాత సూర్య)** మర్రిగూడ మండలతాసిల్దార్ కార్యాలయంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం త్వరలో చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సీ యు రివిజన్ 2025 తప్పులు లేకుండా ఓటర్ జాబితా తయారు చేయడంలో భాగంగా త్వరలో ఇంటింటి సర్వే నిర్వహించడంపై చండూరు ఆర్డీవో శ్రీదేవి, మర్రిగూడ మండల తాసిల్దార్ జె శ్రీనివాస్, మండలంలోని బిఎల్ఓ లకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునయ్య, డిప్యూటీ తాసిల్దార్, బి ఎల్ వో లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు





**చౌటుప్పల్.సెప్టెంబర్ 17. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ కౌన్సిలర్ కొయ్యాడా సైదులు గౌడ్, వీరమల్ల సత్తయ్య,మొగుదాల రమేష్, ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**మర్రిగూడ సెప్టెంబర్ 17 (ప్రభాత సూర్య)** మర్రిగూడ మండలంలోని తాసిల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు మండల తాసిల్దార్, జె శ్రీనివాస్, జాతీయ జెండాను ఆవిష్కరించి ,తెలంగాణ, విముక్తి కోసం పోరాడిన వారిని స్మరించుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునయ్య, ఎస్సై మునగాల కృష్ణారెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్, సీనియర్ అసిస్టెంట్, శ్రీను నాయక్, పలు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

-సహస్ర ఫౌండేషన్ చే హెూమియోపతి మందుల పంపిణీ







**చౌటుప్పల్. సెప్టెంబర్ 17. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సిడిఎంఏ ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవా 2025 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పుర ప్రజలు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు అందరూ "పరిసరాలను అపరిశుభ్రం చేయమని, పరిశుభ్రంగా ఉంచుతామని పరిశుభ్రత కోసం రోజు గంట సమయాన్ని కేటాయిస్తామని స్వచ్ఛత ప్రతిజ్ఞను" నిర్వహించారు. అనంతరం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సహస్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హెూమియోపతి వైద్యులు డాక్టర్ సిహెచ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా హెూమియో మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా మున్సిపల్ సిబ్బందికి మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మార్పు అవసరమే..అసాధ్యమేమీ కాదు



దేశ రాజకీయ వ్యవస్థలో మార్పులు అవసరమని భారతీయులు భావిస్తున్నట్లు 'ప్యూ రిసెర్చ్ సెంటర్' తాజాగా నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. మొత్తం 25 దేశాల్లో ఒక్క భారతీయులు మాత్రమే రాజకీయ వ్యవస్థలో మార్పును కోరుకుంటూనే.. ఆ మార్పులు జరుగుతాయన్న నమ్మకాన్ని కూడా ప్రబలంగా వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. ప్రజలు రాజకీయ వ్యవస్థలో ప్రక్షాళనను కోరుకుంటున్నారని, అయితే ప్రక్షాళన జరగటంపై సందేహాలు వ్యక్తం చేశారని 'ప్యూ' తెలిపింది.

ప్రపంచ వ్యాప్తంగా భారత్, అమెరికా, కెనడా, గ్రీస్, ఫ్రాన్స్, స్పెయిన్, యూకే, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్ వంటి 25 దేశాలలో 'ప్యూ' నిర్వహించిన ఈ సర్వేలో 50 శాతానికిపైగా ప్రజలు తమ దేశ రాజకీయ వ్యవస్థలో మార్పులు లేదా పూర్తి సంస్కరణలు అవసరమని అభిప్రాయపడ్డారు. ఇదే అభిప్రాయాన్ని సర్వేలో పాల్గొన్న భారతీయుల్లో 70 శాతానికిపైగా వ్యక్తం చేశారు. 2025 జనవరి 8 – ఏప్రిల్ 26 మధ్య 'ప్యూ' ఈ సర్వేను నిర్వహించింది. సర్వే కోసం 28,333 మంది అభిప్రాయాలు సేకరించింది.

**మార్పుపై మనవాళ్లు**

భారీ మార్పు అవసరం అన్న భారతీయులు 37 శాతం మంది కాగా, మొత్తం అంతా మారిపోవాలి అన్నవాళ్లు 34 శాతం మంది. అసలు మార్పే అవసరం లేదన్నవారు 9 శాతం మంది, చిన్నచిన్న మార్పులు అవసరం అన్నవారు 16 శాతం మంది. రాజకీయ వ్యవస్థ మారుతుందని 59 శాతం మంది భారతీయులు నమ్ముతుండగా, 10 శాతం మంది తమకు అలాంటి నమ్మకం లేదని తెలిపారు. 25 శాతం మంది కొద్దిపాటి మార్పులు చేస్తే బాగుంటుందని / అసలు మార్పులే అవసరం లేదని అన్నారు.

**కొన్ని దేశాల్లో పెదవి విరుపు**

రాజకీయ వ్యవస్థలో మార్పులు జరిగే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు వివిధ దేశాల ప్రజలు వేర్వేరుగా సమాధానాలు ఇచ్చారు. ఉదాహరణకు, దక్షిణ కొరియా వాసుల్లో 87 శాతం మంది రాజకీయ సంస్కరణలు అవసరమని చెప్పినప్పటికీ, అవి జరుగుతాయన్న నమ్మకం తమకు లేదని అన్నారు. మొత్తం 25 దేశాల్లో ఒక్క భారతీయులు మాత్రమే రాజకీయ వ్యవస్థలో మార్పును కోరుకుంటూనే, ఆ మార్పులు జరుగుతాయన్న నమ్మకాన్ని కూడా ప్రబలంగా వ్యక్తం చేశారు.

**నాయకులపై సానుకూలత**

ప్రపంచ దేశాలన్నిటిలోనూ నాయకులపై సానుకూల భావనే కనిపించింది. భారతీయులు కూడా %–% తమ దేశ రాజకీయాల్లో వ్యవస్థాగత మార్పులు అవసరం అంటూనే, తాము ఎన్నుకున్న నాయకుల వ్యక్తిత్వాల పట్ల ఎక్కువగా సదభిప్రాయాలనే వ్యక్తం చేశారు. ఎంపిక చేసిన ఐదు రకాల గుణగణాలు (నిజాయితీ, ప్రజావసరాలను అర్థం చేసుకోవటం, సమస్యలపై దృష్టి పెట్టటం, నైతిక ప్రవర్తన, యోగ్యతలు).. తమ నాయకులలో అవి ఉన్నదీ లేనిదీ గుర్తించమని 'ప్యూ' సర్వే అడిగినప్పుడు ఎక్కువమంది సానుకూలంగా స్పందించారు.

**భారతీయులదీ అదే తీరు**

భారతీయులు తాము ఎన్నుకున్న నాయకుల వ్యక్తిత్వంపై పూర్తి వ్యతిరేకంగా లేరు. 33 శాతం మంది తమ నాయకులు నిజాయితీకి, 31 శాతం మంది ప్రజావసరాలను అర్థం చేసుకునే నైజానికి, 27 శాతం మంది ప్రజా సమస్యలపై పెడుతున్న దృష్టికి, 27 శాతం మంది నైతికతకు, 23 శాతం మంది యోగ్యతలకు పాజిటివ్ రేటింగ్ ఇచ్చారు.

**మనకు నమ్మకం ఎక్కువే**

రాజకీయ వ్యవస్థలో సమూల మార్పులు అవసరమని చెప్పిన దేశాల్లో నైజీరియా మొదటి స్థానంలో (51 శాతం)లో ఉండగా, దక్షిణ కొరియా రెండో స్థానంలో (43 శాతం), ఇండియా మూడో స్థానంలో (34) ఉన్నాయి. 7 శాతంతో స్వీడన్ చివరి స్థానంలో ఉంది. ఎప్పటికైనా మార్పులు జరుగుతాయన్న నమ్మకం ఉన్న దేశాల్లో ఇండియా, కెన్యా రెండూ సమానంగా (59 శాతం) ప్రథమ స్థానంలో ఉండగాబీ మార్పులు జరుగుతాయన్న నమ్మకం లేని దేశాల్లో ఇండియా (10 శాతం) ఆఖర్న, గ్రీసు మొదట (68 శాతం) ఉన్నాయి. ఇక నేతల వ్యక్తిత్వాలు, సామర్థ్యాలపై నమ్మకం ఉన్న ఆసియా%–%పసిఫిక్ దేశాలలో 28 సగటు శాతంతో ఇండియా నాలుగో స్థానంలో ఉంది. మొదటి మూడు స్థానాల్లో వరుసగా ఆస్ట్రేలియా (41 శాతం), దక్షిణ కొరియా (34 శాతం), ఇండోనేషియా (31 శాతం) ఉన్నాయి.

# అటెండన్స్ పక్కా చేసిన సీబీఎస్ఈ




న్యూఢిల్లీ : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు తాజాగా కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే 10, 12 తరగతుల బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల అర్హత నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ ప్రకటన వెలువరించింది. కఠినమైన విద్యా పనితీరు, కనీస అటెండెన్స్ లేకుండా ఏ విద్యార్థి పరీక్షలు రాయడానికి వీలులేదంటూ స్పష్టం చేసింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ఈ మేరకు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. జాతీయ విద్యా విధానం 2020కి జవాబుదారీతనం, క్రమశిక్షణ, సరైన అమలును నిర్ధారించడానికి వీటిని జారీ చేసింది. రెగ్యులర్ తరగతులకు హాజరు కాకుండా నమోదు చేసుకునే డమ్మీ విద్యార్థులు, తగిన సౌకర్యాలు లేకుండా అనుమతి లేని సబ్జెక్టులను అందించే పాఠశాలలు, ఇంటర్నల్ అసెస్మెంట్‌కు హాజరుకాని విద్యార్థుల కోసం వీటిని తీసుకువచ్చినట్లు బోర్డు పేర్కొంది.

బోర్డు నూతన మార్గదర్శకాలు ఇవే..

సీబీఎస్ఈ అధికారికంగా పదవ తరగతి, పన్నెండో తరగతిని రెండేళ్ల ప్రోగ్రామ్‌లుగా పరిగణిస్తున్నట్లు ప్రకటించింది. అంటే తొమ్మిదవ తరగతి, పదో తరగతి కలిసి 10వ తరగతి పరీక్షకు పూర్తి కోర్సుగా ఏర్పడతాయి. అలాగే 11వ తరగతి, పన్నెండో తరగతి కలిసి 12వ తరగతి పరీక్షకు పునాదిగా నిలుస్తాయి. బోర్డు తరగతుల్లో తీసుకున్న ఏదైనా సబ్జెక్టు వరుసగా రెండు సంవత్సరాలు చదివి ఉండాలి.

ఆలస్యంగా చేరడం లేదా ఫౌండేషన్ తరగతులను దాటవేసే విద్యార్థులు బోర్డు పరీక్షలకు అనర్హులు. బోర్డు పరీక్షలకు అర్హత సాధించాలంటే విద్యార్థుల కనీస హాజరు 75 శాతం కలిగి ఉండాలి. ఈ మేరకు పాఠశాలలు రోజువారీ రిజిస్టర్లను నిర్వహించాల్సి ఉంటుంది.

వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు, జాతీయ స్థాయిలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వంటి తీవ్రమైన పరిస్థితులలో మాత్రమే 25 శాతం వరకు హాజరు మినహాయింపు ఉంటుంది. అయితే తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటేషన్ ఉండాలి.హాజరు తక్కువగా ఉండి, సరైన కారణాలు లేని విద్యార్థులు రెగ్యులర్ అభ్యర్థులుగా నమోదు చేసుకున్నారా? లేదా? అనే దానితో సంబంధం లేకుండా అనర్హులుగా గుర్తిస్తారు.

ఔఇఖ–2020 ప్రకారం అంతర్గత మూల్యాంకనాలు ఇకపై ఐచ్ఛిక యాడ్–ఆన్ కాదు. ఇంటర్నర్ అసెస్మెంట్ (అంతర్గత మూల్యాంకనం) రెండు సంవత్సరాల పాటు నిర్వహించబ డుతుంది. పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కాని విద్యార్థులు ఈ మూల్యాంకనాలను కోల్పోవల్సి ఉంటుంది.

అంతర్గత మూల్యాంకన రికార్డులు లేకుండా, సీబీఎస్ఈ ఫలితాలను ప్రకటించదు. అటువంటి విద్యార్థులు థియరీ పరీక్షలకు హాజరైనప్పటికీ 'ఎసెన్షియల్ రిపీట్' విభాగంలో ఉంచబడతారు.

పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరి ఐదు సబ్జెక్టులకు అదనంగా మరో రెండు సబ్జెక్టులను ఎంచుకోవచ్చు. పన్నెండో తరగతి విద్యార్థులు ఒక అదనపు సబ్జెక్టును మాత్రమే తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. రెండేళ్ల ప్రోగ్రామ్ అంతటా వీటిని చదవవల్సి ఉంటుంది. ఉపాధ్యాయులు, సీబీఎస్ఈ స్కూల్ అధికారిక అనుమతి లేకపోతే విద్యార్థులు ప్రధాన లేదా అదనపు పేపర్ల సబ్జెక్టులను నమోదు చేసుకోవడానికి అనుమతి ఉండదు.

గతంలో అదనపు సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థులు కంపార్ట్‌మెంట్ లేదా ఎసెన్షియల్ రిపీట్ కేటగిరీలలో ఉంచబడిన వారు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్ష రాయాల్సి ఉంటుంది.

నిర్దేశించిన రెండేళ్ల అధ్యయనం, హాజరు నిబంధనలను పాటించని విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా అదనపు సబ్జెక్టులను ఎంచుకోవడానికి అనర్హులు.

రెండేళ్ల తరగతి గది అభ్యాసం, తప్పనిసరి హాజరు, నిరంతర అంతర్గత మూల్యాంకనంతో అనుసంధానించడానికి సీబీఎస్ఈ 360–డిగ్రీల విధానాన్ని అమలు చేస్తోంది. ఈ సంస్కరణలు ఔఇఖ–2020కి అనుగుణంగా ఉన్నాయి. ఇది బట్టీ విధానం, పరీక్ష–కేంద్రీకృత అభ్యాసం కంటే సమగ్రమైనది. సంవత్సరం పొడవునా మూల్యాంకనానికి ప్రాధాన్యత ఇస్తుంది.

# అక్టోబరు 1 నుంచి రైల్వే కొత్త నిబంధనలు

న్యూఢిల్లీ



తక్కువ ఖర్చులో సుదూరం ప్రయాణించడానికి రైలు ప్రయాణమే ఉత్తమమైన మార్గం. కొన్ని ప్రాంతాల్లో కేవలం రైలు ప్రయాణాలపైనే ఆధారపడతారు. ఎందుకంటే ఈ ప్రయాణంలో ఎలాంటి అలసట ఉండదు. అంతేకాకుండా చార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఎంత దూరమైనా వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే రైలు ప్రయాణం చేసే సమయంలో రైల్వే బోర్డ్ విధించే నిబంధనలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే ఎన్నో రకాల నియమాలను రైల్వే బోర్డ్ ప్రవేశపెట్టింది. ముఖ్యంగా టికెట్ల బుకింగ్ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త నిబంధనలను తీసుకొస్తుంది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇవి అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సాధారణంగా రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకోవడానికి మూడు నెలల ముందే సెర్చ్ చేస్తూ ఉండాలి. ఈ సమయంలో ఏ ట్రైన్ అవైలబుల్ ఉందో దానిని సెలెక్ట్ చేసుకుని బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. తిరుపతి, ముంబై, ఢిల్లీ వంటి ముఖ్యమైన ప్రాంతాలకు నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈ రూట్లో ఎప్పుడూ టికెట్ల డిమాండ్ ఉంటుంది. ఆయా రూట్లో రిజర్వేషన్ టికెట్స్ రిలీజ్ చేసిన వెంటనే బుకింగ్ అయిపోతాయి. అయితే కొందరు అక్రమార్కులు కొన్ని సాఫ్ట్వేర్ల ద్వారా ఈ టికెట్లను బుక్ చేసి బ్లాక్ లో అమ్ముకుంటున్నారు. దీంతో సాధారణ ప్రయాణికులు వీటిని దక్కించుకునే అవకాశం లేకుండా పోయింది.అయితే ఈ సమస్యను గుర్తించిన రైల్వే బోర్డ్ తాజాగా కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఎవరైతే రైల్వే టికెట్ బుక్ చేసుకుంటారో.. వారి ఆధార్ అతెంటికేషన్ తప్పనిసరిగా చేసింది. అంటే ప్రయాణికులు ఎవరైనా ఎఖీఅఅ ద్వారా టికెట్ బుక్ చేసుకోవాలని అనుకుంటే తమ ఆధార్ను వెరిఫై చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధన ఇప్పటివరకు తత్కాల్ టికెట్లకు ఉంది. ఇప్పుడు కొత్తగా రిజర్వేషన్ టికెట్లకు కూడా వర్తింపజేయనున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా సాధారణ ప్రయాణికులు సైతం సొంతంగా టికెట్ బుక్ చేసుకుని అవకాశం ఉంటుంది. ఈ నిబంధన అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నట్లు రైల్వే బోర్డు తెలిపింది.ఉదాహరణకు తిరుపతికి వెళ్లాలని అనుకునే వారు 60 రోజుల ముందే టికెట్ బుక్ చేసుకోవాలనుకుంటే.. తమ ఆధార్ ను తప్పనిసరిగా వెరిఫై చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో కొందరు ట్రావెల్స్ ఏజెన్సీలు టికెట్లను పక్కదారి పట్టించే అవకాశం ఉండదు.

## మరింత ఉత్సాహంతో పనిచేస్తా..

ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దేశవిదేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే ధన్యవాదాలు తెలుపుతూ మోదీ ట్వీట్ చేశారు. 'జనశక్తికి కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' కలను సాకారం చేసే దిశగా మరింత ఉత్సాహం, అంకితభావంతో పనిచేయాలని సంకల్పించినట్లు తెలిపారు. తన పుట్టిన రోజు నేపథ్యంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో నిమగ్నమైనవారిని అభినందించారు. "దేశవిదేశాల నుంచి అందిన శుభాకాంక్షలు, ఆశీర్వాదాలు, ఆప్యాయతతో కూడిన సందేశాలతో ఉప్పొంగిపోయాను. ఈ అనురాగం ఎంతో ప్రేరణగా నిలుస్తోంది. కేవలం నా ఒక్కడికే కాకుండా.. మెరుగైన భారత నిర్మాణం కోసం మనమంతా కలిసి చేస్తున్న పనులకు దీవెనగా భావిస్తున్నాను. మరోవైపు.. దేశవ్యాప్తంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవాసుల్లో అంతర్లీనంగా ఉన్న ఈ మంచితనమే సమాజాన్ని నిలబెడుతోంది. సానుకూల దృక్పథం, ఆశావాదంతో అన్ని సవాళ్లను అధిగమించేందుకు ధైర్యాన్ని అందిస్తోంది. 'వికసిత్ భారత్' కలను సాకారం చేసేందుకు మరింత శక్తి, అంకితభావంతో పనిచేయాలని నిశ్చయించుకున్నాను. అందరికి మంచి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జన్మదినం పురస్కరించుకుని ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత పుతిన్ సహా వివిధ దేశాల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, సినీ నటులు, వివిధ రంగాల ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెట్టారు. ఆయా రాష్ట్రాల్లో పెద్దఎత్తున సేవా కార్యక్రమాల నిర్వహణతోపాటు వివిధ పథకాలకు శ్రీకారం చుట్టారు.

## చొరబాటుదారులను కాపాడేందుకే కాంగ్రెస్ ర్యాలీలు



ఇంటర్నెట్ డెస్క్: ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. "చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

## ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం

ఢిల్లీ

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ అనేది భారతదేశంలో ఎన్నికల నిర్వహణ కోసం ఉపయోగించే ఒక పోర్టబుల్ ఎలక్ట్రానిక్ పరికరం. పేపర్ బ్యాలెట్ విధానానికి ప్రత్యామ్నాయంగా రూపొందించబడిన ఈ వ్యవస్థపై రాజకీయ పార్టీల అభ్యంతరాల సంగతి తెలిసిందే. అయితే అవకతవకలకు ఎలాంటి తావు లేదంటూ ఈవీఎంలను కేంద్ర ఎన్నికల సంఘం సమర్థించుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో.. బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు చేయనుంది. ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫొటోలు ఏర్పాటు చేయనుంది. ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్ ఉంచనున్నారు. బిహార్ ఎన్నికల నుంచి ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ ప్రారంభించనుంది. కాగా, దేశవ్యాప్తంగా పలు లోక్‌సభ నియోజకవర్గాల్లో లక్షలాది ఓట్లను తొలగించి పరోక్షంగా ఓటుహక్కును అపహరించారన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపణలను ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానే శ్రీకుమార్ ఇటీవల తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. "ఆయన ఆరోపణల మేరకు ఓటు చోరీపై ఏడు రోజుల్లో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలి. లేని పక్షంలో దేశప్రజలకు తక్షణం క్షమా పణ చెప్పాలి" అంటూ డిమాండ్ చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్కడ చేపట్టిన ఓటు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అత్యంత పారదర్శకంగా సాగుతోందని సీఈసీ చెప్పారు. దీనిపై కొన్ని విపక్షాలు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నాయన్నారు. శాశ్వత స్థిరనివాసంలో ఒకటి, వేరే ప్రాంతానికి వలస వెళ్లడం వల్ల మరోటి... ఇలా కొందరికి రెండు ఓటర్ గుర్తింపు కార్డులు ఉండొచ్చు. ఇలాంటి తప్పిదాలను సరిచేసేందుకు పోలింగ్ యంత్రాంగం కృషి చేస్తోందంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## బలపడుతున్న రూపాయి

ముంబై

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి బుధవారం ట్రేడింగ్‌లో భారీ లాభాలను నమోదు చేసింది. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం నెలకొంది. దీనికి తోడు అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటంతో, రూపాయి మారకం విలువ రెండు వారాల్లో తొలిసారిగా 88 మార్కు కంటే దిగువకు చేరింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి 23 పైసలు బలపడి 87.82 వద్ద కొనసాగింది.మంగళవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి 7 పైసలు లాభపడి 88.09 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. అయితే, ఈరోజు అంతకంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. రూపాయి బలపడటానికి అంతర్జాతీయ పరిణామాలు కూడా తోడయ్యాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది. ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మార్క్ జాండీ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అమెరికాలో ఉద్యోగాలు, ఉత్పాదకత, వ్యయాలకు సంబంధించిన డేటాను బట్టి చూస్తే దేశం మాంద్యం ముంగిట ఉందని ఆయన విశ్లేషించారు.ఈ సానుకూల పరిణామాలు ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకోబోయే నిర్ణయం కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ప్రవాహంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.విశ్లేషకుల అంచనా ప్రకారం, రూపాయికి 88.20 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఒకవేళ రూపాయి 87.90 స్థాయిని దాటి మరింత బలపడితే, 87.50 లేదా 87.20 స్థాయిలకు కూడా చేరే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, డాలర్ ఇండెక్స్ 0.11 శాతం పెరిగి 96.73 వద్ద ఉండగా, బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ ట్రేడ్‌లో 0.20 శాతం తగ్గి బ్యారెల్‌కు 68.33 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# అభివృద్ధి.. సంక్షేమం.. మాకు రెండు కళ్లు

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్యమంత్రికి సీఎస్ కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సీఎం.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రసంగించారు. కొందరు రాష్ట్ర అభివృద్ధి నిరోధకులుగా మారి.. వారి రాజకీయ స్వార్థం కోసం పనిచేస్తున్నారని, వారి పట్ల తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమకు అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్లు అని, ఆ సంకల్పానికి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశీస్సులు కావాలని సీఎం కోరారు.

**విద్యపై వ్యయం.. పెట్టుబడి**

"గత పాలకుల మాదిరి కేజీ టు పీజీ లాంటి ఆకర్షణీయ నినాదాలతో సరిపెట్టడం కాకుండా.. ఆచరణీయ కార్యాచరణతో విద్యా వ్యవస్థను విశ్వ స్థాయి ప్రమాణాలతో పునర్నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాం. గొప్ప విజన్‌తో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల' ఆలోచన చేశాం. అవి అవసరమా అని కొందరు సంకుచిత మనస్తత్వంతో ప్రశ్నించవచ్చు. ధనవంతుల పిల్లలు ఇంటర్నేషనల్ స్కూళ్లలో, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అభ్యసిస్తున్నప్పుడు.. పేద బిడ్డలు మాత్రం గాలి ఆడని బడుల్లో మగ్గిపోవాలా? వారి కలలకు రెక్కలు తొడగాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అందుకే విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడి.

**త్వరలో రాష్ట్ర విద్యా పాలసీని తెస్తాం**

ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా, కాకతీయ లాంటి యూనివర్సిటీలు గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమై.. నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనాలుగా మిగిలాయి. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత.. మన యూనివర్సిటీలు కేంబ్రిడ్జ్, హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వంటి వర్సిటీలతో పోటీపడాలనే ఆశయంతో ఆలోచన చేస్తున్నాం. వర్సిటీలకు వీసీలను నియమించాం. ఉస్మానియా వర్సిటీకి రూ.542 కోట్ల బ్లాక్ గ్రాంట్‌తోపాటు.. మౌలికవసతుల కల్పనకు రూ.100 కోట్లు అదనంగా కేటాయించాం. మహిళా వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకుని, అంతర్జాతీయ స్థాయిలో వసతుల కల్పనకు రూ.500 కోట్లు కేటాయించాం. త్వరలో రాష్ట్ర విద్యా పాలసీని తీసుకురాబోతున్నాం.

**కాంగ్రెస్ ఎప్పుడూ మహిళా, రైతు పక్షమే**



మహిళా ఉన్నతి–తెలంగాణ ప్రగతి నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. రాష్ట్రంలో మరికొన్ని మహిళా మార్ట్‌లను ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణాలు మాఫీ చేసి.. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులను ఆదుకున్నాం. కాంగ్రెస్ ఎప్పుడూ మహిళా, రైతు పక్షమే. తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడానికి శాసనసభలో బిల్లులను ఆమోదించాం. ఆ బిల్లులకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలోని భాజపా ప్రభుత్వాన్ని ఈ వేదిక మీదుగా నేను డిమాండ్ చేస్తున్నా. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. పేదల ఆకలి తీర్చేందుకు సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే.

**డిసెంబరు 9లోగా 'మూసీ' ప్రణాళికలకు కార్యరూపం**

మూసీ పరీవాహకంలో రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ నిర్వహించే వ్యాపార కార్యకలాపాల ద్వారా.. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యం. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలను రూపొందిస్తున్నాం. డిసెంబరు 9 లోపల ఈ ప్రణాళికలకు కార్యరూపం కల్పిస్తాం. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా... మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, గాంధీ సరోవర్ ప్రాజెక్టు ఉండబోతున్నాయి.

**నీటి వాటాలపై రాజీ పడేది లేదు**

కృష్ణా, గోదావరి నదుల్లో మనకు హక్కుగా దక్కాల్సిన నీటి వాటాలపై రాజీ పడేది లేదు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తోంది. 2027 డిసెంబరు 9 నాటికి ఎస్ఎల్‌బీసీని ప్రజలకు అంకితం చేసే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. హైదరాబాద్ నగరానికి వచ్చే వందేళ్ల తాగునీటి అవసరాలకు శాశ్వత పరిష్కారంగా గోదావరి జలాలు తీసుకువస్తున్నాం. 2035 నాటికి తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలన్నదే మా లక్ష్యం. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలతో 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నాం. తెలంగాణలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాం. ప్రపంచంలోనే తెలంగాణను నంబర్‌వన్‌గా నిలబెట్టేలా.. తెలంగాణ రైజింగ్ 2047 దార్శనిక పత్రాన్ని రూపొందించాం. ఈ విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబరు 9న తెలంగాణ ప్రజలకు అంకితం చేస్తాం. రీజినల్ రింగ్ రైలు ప్రణాళికలను కూడా కేంద్ర ప్రభుత్వం దాదాపుగా ఆమోదించింది. తెలంగాణకు కూడా బుల్లెట్ ట్రైన్ ఇవ్వాలని ప్రధానమంత్రిని కోరా. దక్షిణాది నగరాల మధ్య కనెక్టివిటీ పెరిగేలా బుల్లెట్ ట్రైన్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఏ సామాజిక లక్ష్యాల కోసం తెలంగాణ తపించిందో.. ఏ సమానత్వ సాధన కోసం మన గడ్డపై ఉద్యమాలు జరిగాయో.. ఆ పవిత్ర లక్ష్యాల సాధనే మా ప్రాథమ్యాలు. అభివృద్ధిలోనే కాదు.. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయంలోనూ తెలంగాణ దేశానికి రోల్ మోడల్‌గా ఉంటుంది.

తెలంగాణ సహజ చైతన్యానికి అక్షర చైతన్యం తోడై ఉంటే.. ఈరోజు మన బిడ్డలు ప్రపంచాన్ని ఏలే స్థాయిలో ఉండేవారు. రాష్ట్రాభివృద్ధికి తల్లివేరు లాంటి ఈ అంశాన్ని మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తోంది.

చార్మినార్ పరిసరాలకు వెళితే.. కాలు తీసి కాలు పెట్టలేని పరిస్థితి. ఉస్మానియా ఆసుపత్రికి వెళ్తే అక్కడి దుర్గంధానికి చనిపోయే పరిస్థితి.. వీటిలో మార్పు రావాలి. ఈ మార్పు తెలంగాణ అభివృద్ధిలో భాగం కావాలి.

## సమూలంగా మార్చేద్దాం

-మొదటిపేజీ తరువాయి

డిసెంబర్ 9వ తేదీన ఆవిష్కరించనున్న 'తెలంగాణ రైజింగ్–2047'లో తెలంగాణ విద్యా విధానానికి చోటు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు నేతృత్వంలో రాష్ట్ర విద్యా విధానం ఖరారుకు ఏర్పాటు చేసిన కమిటీతో బుధవారం సీఎం భేటీ అయ్యారు. విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో తన అభిప్రాయాలు వెల్లడించారు.

**అన్ని స్థాయిల్లో ప్రక్షాళన**

'విద్యా రంగం అభివృద్ధికి ఇప్పటివరకు జరిగిన కృషిపై ఏమాత్రం సంతృప్తి లేదు. ఈ రంగానికి భారీఎత్తున నిధులు కేటాయిస్తున్నా ప్రభుత్వ స్కూళ్లల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయి. ప్రైవేటు పాఠశాలలు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీతో ప్రారంభిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ప్రారంభమవుతున్నాయి. నర్సరీకి ప్రైవేటు పాఠశాలల్లో చేరిన వారు తిరిగి ప్రభుత్వ పాఠశాలల వైపు చూడటం లేదు. విద్యార్థుల రాకపోకలకు వీలుగా ఉంటుందని, తగిన శ్రద్ధ చూపుతారనే కారణంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలి. ప్రాథమిక విద్య నుంచి విశ్వవిద్యాలయాల స్థాయి వరకూ ప్రక్షాళన అవసరం. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కల్పించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ విద్యా విధానం రూపకల్పనలో ఈ అంశానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి..' అని ముఖ్యమంత్రి సూచించారు.

**అత్యుత్తమ డాక్యుమెంట్ రూపొందించాలి**

'ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యలుగా విభజించుకోవాలి. విద్యావేత్తలు తమ అభిరుచులకు అనుగుణంగా సబ్ కమిటీలుగా ఏర్పడి అత్యుత్తమ డాక్యుమెంట్ రూపొందించాలి. రాష్ట్రంలోని నిరుపేదలకు మేలు జరిగేలా కొత్త విద్యా విధానం ఉండేందుకు మేధావులు సలహాలివ్వాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల పేరిట విద్యార్థులను చిన్నతనం నుంచే వేరు చేస్తున్నాం. దానిని రూపుమాపి అంతా ఒకటే అనే భావన కలిగించాలి. విద్యాలయాల్లో అందరికీ సమాన అవకాశాలు ఉండాలి. ఆశించిన స్థాయిలో తెలంగాణ విద్యా విధానం అమలయ్యేందుకు వివిధ ఫౌండేషన్లు, ఎన్జీవోల సహకారం తీసుకోవాలి..' అని సీఎం చెప్పారు.

**నిధులు ఎంతైనా వెనుకాడం**

'ప్రభుత్వం కూడా ఈ దిశగా కృషి చేస్తోంది. విద్యార్థుల సంఖ్యకు సరిపడా టీచర్లు ఉండాలన్న లక్ష్యంతోనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాం. బదిలీలు, పదోన్నతులు కల్పించాం. యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. దేశంలో ఐటీఐలు ప్రారంభించినప్పుడు ఉన్న డీజిల్ ఇంజిన్ మెకానిక్, ఫిట్టర్ వంటి సంప్రదాయ కోర్సులే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. మేము అధికారంలోకి వచ్చాక ఆధునిక పారిశ్రామిక అవసరాలకు అవసరమైన నైపుణ్యాలు అందించే కోర్సులను తెచ్చాం. సరికొత్త విద్యా విధానం ఏర్పాటుకు ఎంత నిధులైనా వెనుకాడబోం. ప్రత్యేక విద్యా కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మౌలిక వసతులు, ప్రమాణాల మెరుగుకు ఖర్చు చేయాలని నిర్ణయించాం. విద్యపై చేసే వ్యయాన్ని ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూస్తున్నాం. విద్యా విధానంలో సిలబస్ రూపకల్పన, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరం..' అని రేవంత్ అన్నారు.

**విద్యార్థి కేంద్రంగా బోధన ఉండాలి**

'విద్యా విధానం కమిటీ చైర్మన్ కె.కేశవరావు మాట్లాడుతూ..విద్యాలయాల్లో విద్యార్థి కేంద్రంగా, నాణ్యతకు పెద్ద పీట వేసేలా బోధన ఉండాలన్నారు. ఏకీకృత బోధన విధానం వల్లే తెలంగాణ విద్యారంగంలో మార్పు సాధ్యమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి చెప్పారు. ధనిక, పేద తారతమ్యం లేని, కులమతాల ప్రస్తావన లేని విద్యాలయాల ఏర్పాటు అవసరమన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని, ప్రతి తరగతికీ గది, ఉపాధ్యాయుడు ఉండాలని మరో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సూచించారు.

ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐవీ సుబ్బారావు, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ శాంతాసిన్హా, విద్యావేత్తలు మోహన్ గురుస్వామి, సీఐఐ శేఖర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, అక్షర వనం మాధవరెడ్డి, ఫ్రొపెసర్ గంగాధర్, విశ్రాంత ఐఏఎస్‌లు మిన్నీ మాథ్యూ, రంజీవ్ ఆచార్య, తదితరులు నూతన విద్యా విధానంపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, ఉన్నతాధికారులు జయేశ్ రంజన్, దేవసేన, కృష్ణ ఆదిత్య, నవీన్ నికొలస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ అతిపెద్ద స్కామ్

హైదరాబాద్

'హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) అలైన్‌మెంట్ మార్పుతో అతిపెద్ద స్కామ్ జరగబోతున్నది. పెద్దల భూములు, లే అవుట్లు కాపాడి.. పేదల భూములను కొల్లగొట్టేందుకు అలైన్‌మెంట్‌నే మార్చేశారు. ట్రిపుల్ ఆర్ కుంభకోణం వివరాలను గురువారం మీడియా ముందు బయటపెడతా' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు సంచలన విషయాలను వెల్లడించారు. రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే రూపొందించామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తన సొంత ప్రయోజనాల కోసం మార్చుకుంటున్నదని విమర్శించారు. ఫోర్త్ సిటీ సమీపంలోని తమ నాయకుల భూముల కోసం అలైన్‌మెంట్ మార్చి, రీజినల్ రింగ్ రోడ్డు స్వరూపాన్నే మార్చేశారని, దీనివల్ల అనేక మంది రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పు డు ఎందుకు అలైన్‌మెంట్ మార్చాల్సి వచ్చిందో రైతులకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలైన్‌మెంట్ మార్పు వల్ల ట్రిపుల్‌ఆర్ భూసేకరణలో ఇబ్బందులు పడుతున్న వికారాబాద్ జిల్లా రైతులకు అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. చట్టప్రకారమే భూ సేకరణ జరగాలని, ఇష్టానుసారంగా పేదల భూములను లాక్కుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్‌ఆర్) అలైన్‌మెంట్ మార్పుతో భూములు కోల్పోతున్న వికారాబాద్ జిల్లా రైతులు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు వచ్చి కేటీఆర్‌ను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్.. తమ పార్టీ ప్రతినిధులు బాధిత రైతులతో వస్తారని, వారికి పూర్తి వివరాలు వెల్లడించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బాధిత రైతులతో, అనంతరం మీడియా చిట్‌చాట్‌లో కేటీఆర్ కీలక విషయాలను వెల్లడించారు.

**పేదల భూములే ఎందుకు పోతున్నాయ్?**

ప్రభుత్వం సేకరించే భూమిని ఎందుకు తీసుకుంటున్నదో చాలా స్పష్టంగా చెప్పాలని, ఎంత తీసుకుంటున్నదో కూడా స్పష్టంచేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ, అసైన్డ్ భూముల మీదుగా అలైన్‌మెంట్ రూపొందించామని గుర్తుచేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అలైన్‌మెంట్‌ను ఎందుకు మార్చాల్సి వచ్చిందో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలైన రంజిత్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భూములు అలైన్‌మెంట్‌లో పోవడం లేదు. కానీ పేదల భూములు మాత్రమే ఎందుకు పోతున్నాయని ప్రశ్నించారు. గ్రామస్థులందరూ ఒక్కమాటపై నిలబడాలని, విడివిడిగా సంతకం చేయొద్దని సూచించారు. స్థానిక ఎమ్మెల్యేను తీసుకొని సీఎం వద్దకు వెళ్లి సమస్య పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. కచ్చితంగా భూసేకరణ చట్టం ప్రకారమే భూ సేకరణ లక్ష్యాలు ఉండాలని సూచించారు. అవసరమైతే భూములను కోల్పోతున్న ప్రతి రైతుకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**సొంత ఎజెండాతోనే భూసేకరణ**

గతంలో ఔటర్ రింగ్ రోడ్డు భూసేకరణలో ఆనాటి కాంగ్రెస్ సర్కార్ సొంత అజెండాతోనే ముందుకెళ్లిందని, ఇప్పుడు రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణలోనూ ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సొంత అజెండాతోనే వ్యవహరిస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఒరిజినల్ అలైన్‌మెంట్ కాకుండా సొంత డబ్బుతో రహదారి కడుతున్నామని చెప్పి తమ వారి భూములను కాపాడుకునేం దుకు అడ్డగోలుగా అలైన్‌మెంట్‌నే మార్చే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. అందుకోసం వేలాదిమంది రైతుల జీవితాలను చీకటిమయం చేస్తున్నదని తెలిపారు. వికారాబాద్‌లో అలైన్‌మెంట్ మార్పు వల్ల భూములు కోల్పోతున్న ప్రతి ఒకరికీ బీఆర్ఎస్ పార్టీ తరఫున అండగా ఉంటామని, అవసరమైతే వారి తరఫున న్యాయ పోరాటం చేస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

**పేదల భూములకు నష్టం కలిగించొద్దు**

వికారాబాద్ పరిధిలో భూములు కోల్పోతున్న రైతులందరినీ కలుపుకొని ముందుకెళ్తామని కేటీఆర్ వెల్లడించారు. ట్రిపుల్ ఆర్‌ను సాధ్యమైనంత వరకు ప్రభుత్వ భూముల మీదుగా తీసుకెళ్లాలని, పేదల భూములకు నష్టం జరగకుండా చూడాలని సూచించారు. అవసరమైతే స్థానిక శాసనసభ్యులతో కలిసి స్పీకర్‌తో కూడా మాట్లాడతానని చెప్పారు. ఈ విషయంలో పార్టీలకతీతంగా చొరవ తీసుకోవాలని హితవు పలికారు. తెలంగాణ బాగుండాలి, ప్రజలు బాగుండాలనేదే తమ ఉద్దేశమని తెలిపారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణ బాధితుల అంశంలో ఏకం కావాలని, పేదలకు నష్టం జరగకుండా చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, పట్నం నరేందర్‌రెడ్డి, నాయకులు శుభప్రద్‌పటేల్, కార్తీక్‌రెడ్డి, నాగేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**రేవంత్, జైపాల్‌రెడ్డి కుటుంబసభ్యుల కోసమే**

ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు నిధులు లేవంటున్న ప్రభుత్వం.. ట్రిపుల్ ఆర్ కోసం మాత్రం తమ భూములకు లాభం చేకూర్చడానికి భూములు తీసుకుంటామని చెప్తున్నదని కేటీఆర్ విమర్శించారు. ట్రిపుల్ ఆర్, ఫోర్త్ సిటీకి మధ్యలో వేస్తున్న రోడ్డు కేవలం సీఎం రేవంత్‌రెడ్డి, దివంగత కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి కుటుంబసభ్యుల భూముల కోసమేనని, ఈ రోడ్డు వెంబడి అనేక మందితో భూములు కొనుగోలు చేయించి ఇప్పటికే ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపించారు. ఎలాంటి భూసేకరణ అవసరం లేకుండా రూపొందించిన ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ వేని రేవంత్‌రెడ్డి రద్దుచేశారని విమర్శించారు. గతంలోనే ఎక్స్‌ప్రెస్ వే కోసం భూమిని ఔటర్ రింగ్ రోడ్డు ప్లాన్‌లో ఉంచామని, మెట్రో రైల్ కోసం ఉంచిన భూమిని ప్రస్తుతం వాడుకోవచ్చని చెప్తున్నా, ఈ ప్రభుత్వం మూర?ంగా రద్దు చేసిందని మండిపడ్డారు. ఒక మంత్రి 'మా ప్రభుత్వం వచ్చేది లేదు, చచ్చేది లేదు' అంటుంటే, ఇంకొక మంత్రి 'రీజినల్ రింగ్ రోడ్డు వచ్చేది లేదు' అని అంటున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# ఇది పొంతన లేని తీర్పు

-మొదటిపేజీ తరువాయి

సమర్పించిన ఆధారాలను సింగిల్ జడ్జి పరిగణనలోకి తీసుకోకుండా సుప్రీంకోర్టు తీర్పులకు భిన్నంగా చట్టవిరుద్ధమైన తీర్పు వెలువరించారని తెలిపింది. సుప్రీంకోర్టు వెలువరించిన పలు తీర్పుల్లో పేర్కొన్న 'వక్రమైన తీర్పుల' పరిధిలోకి ఇది వస్తుందని పేర్కొంది. రీవాల్యుయేషన్ నిర్వహించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశం... టీజీపీఎస్సీ నిబంధన 3(9)(డి)కి విరుద్ధమంది. ఆధారాల్లేని ఆరోపణల నేపథ్యంలో పరీక్షను తిరిగి నిర్వహించడం చెల్లదని, పిటిషన్‌ను కొట్టివేయాలని కోరింది. గ్రూప్–1 మెయిన్స్ జవాబు పత్రాలను పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా 8 నెలల్లో మళ్లీ పరీక్ష నిర్వహించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో బుధవారం అప్పీలు దాఖలు చేసింది. బాధితులను (ఎంపికైనవారిని) ప్రతివాదులుగా చేర్చకుండా దాఖలు చేసిన పిటిషన్లు విచారణార్హం కాదని గుర్తించడంలో సింగిల్ జడ్జి విఫలమయ్యారంది. ఈ తీర్పును రద్దు చేయాలని కోరింది. అప్పీలులో 222 మందిని ప్రతివాదులుగా పేర్కొంది.

**అప్పీలులోని ప్రధాన అంశాలు**

మెయిన్స్‌కు హాజరైన అభ్యర్థుల సంఖ్యలో వ్యత్యాసం ఉందన్న ఆరోపణపై ఇచ్చిన వివరణను పరిగణనలోకి తీసుకోవడంలో సింగిల్ జడ్జి విఫలమయ్యారు. పరీక్ష ముగిసిన వెంటనే చీఫ్ సూపరింటెండెంట్ల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం తాత్కాలిక సంఖ్యను ప్రకటిస్తారు. బయోమెట్రిక్, జవాబు పత్రాలను స్కాన్ చేసిన తరువాత వాస్తవ వివరాలు వెల్లడవుతాయి. పరీక్షకు గైర్హాజరైనవారి వివరాలను పరిగణనలోకి తీసుకుని చీఫ్ సూపరింటెండెంట్లు ఇచ్చిన వివరాలకు... బయోమెట్రిక్, జవాబు పత్రాల స్కాన్ తరువాత వచ్చిన సంఖ్యకు తేడా 17 మాత్రమే. దీనివల్ల కోర్టును ఆశ్రయించిన అభ్యర్థులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు.

ఫోర్జరీపత్రం ద్వారా బి.పూజితారెడ్డి మార్కులు తగ్గాయన్న ఆరోపణలను పరిగణనలోకి తీసుకోరాదు. గతంలో ఇలాంటి ఆరోపణపై దాఖలైన పిటిషన్‌ను ఇదే కోర్టు కొట్టివేసింది. పూజితారెడ్డిని ప్రతివాదిగా చేర్చాలని సింగిల్‌జడ్జి ఆదేశించినా పిటిషనర్లు పట్టించుకోలేదు. మార్కులపై అభ్యంతరం లేదంటూ ఆమె ఇచ్చిన అఫిడవిట్‌నూ, ఆమెపై ఉన్న కేసునూ పట్టించుకోలేదు. ఫోర్జరీ మార్కుల జాబితా ద్వారా కోర్టును వారు తప్పుదోవ పట్టించారు.

ప్రిలిమ్స్‌కు, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్ల జారీపై కమిషన్ ఇచ్చిన వివరణను పట్టించుకోలేదు. రాజ్యాంగ సంస్థ అయిన కమిషన్... నియామకాల నిమిత్తం నిర్వహించే పరీక్షల్లో స్వీయ పద్ధతులను అనుసరించవచ్చు.

నోటిఫికేషన్‌లో ప్రిలిమ్స్‌కు, మెయిన్స్‌కు ఒకే హాల్‌టికెట్ ఉంటుందని ఎక్కడా పేర్కొనలేదు. అందువల్ల వేర్వేరు హాల్‌టికెట్లు కేటాయించడం నోటిఫికేషన్‌కు విరుద్ధమంటూ తప్పుబట్టడం సరికాదు. యూపీఎస్సీ విధానాన్ని అనుసరించకపోవడాన్ని సింగిల్ జడ్జి తప్పుబట్టారు. అలా అనుసరించాలని ఎలాంటి చట్టమూ లేదు. పరీక్షకు వారం రోజుల ముందే హాల్‌టికెట్ల వివరాలను వెల్లడించినా పరీక్షలు ముగిశాక ప్రతివాదులు అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ కారణంతో పిటిషన్‌ను కొట్టివేయాల్సి ఉండగా... కమిషన్ వాదనను న్యాయమూర్తి తిరస్కరించారు.

అధికారులు పంపిన వివరాల ప్రకారం... మొదట 45 కేంద్రాలుగా నిర్ణయించినప్పటికీ ఒక కేంద్రం ఎత్తు ఎక్కువగా ఉండటంతో 87 మంది దివ్యాంగుల సౌలభ్యం కోసం సర్దుబాటు చేయడంతో మరో కేంద్రం పెరిగింది.

కోఠి మహిళా కళాశాలలో కేవలం మహిళా అభ్యర్థులనే కేటాయించడంపై ఆరోపణ సరికాదు. పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్ల సౌకర్యం లేదన్న కాలేజీ యాజమాన్యం సూచనల ప్రకారమే కేటాయింపు జరిగింది.

ఈ పరీక్ష కేంద్రానికి సంబంధించిన అభ్యర్థుల జవాబుపత్రాల మూల్యాంకనంలో మూల్యాంకనదారులు ఉదారంగా వ్యవహరించారని, మొదటి 500 మందిలో 14.8 శాతం మంది ఈ కేంద్రానికి చెందినవారు ఉన్నారన్న ఆరోపణకు ఆధారాలు లేవు. రెండు కేంద్రాల్లోని ఫలితాలు కూడా మిగిలిన కేంద్రాలతో సమానంగానే వచ్చాయి. 18, 19 సెంటర్లలో 5.41%... 4.12% వచ్చాయి. 6 కేంద్రాల్లో 5 కంటే ఎక్కువ శాతం ఫలితాలు వచ్చాయి. ఫలితాల గణాంకాలను కోర్టు తప్పుగా పరిగణనలోకి తీసుకుంది.

మూల్యాంకనంలో మోడరేషన్ విధానాన్ని అనుసరించలేదని సింగిల్ జడ్జి తప్పుబట్టారు. మూల్యాంకనాన్ని చీఫ్ ఎగ్జామినర్ పర్యవేక్షించారు. కొన్నింటిని స్వయంగా మూల్యాంకనం చేసి తేడాలుంటే మార్గదర్శకాలు జారీ చేశారు. స్వతంత్ర మూల్యాంకనదారులతో రెండుసార్లు మూల్యాంకనం చేయించాం. అవసరమైనచోట మూడోసారీ చేపట్టాం. అవసరమైతేనే మోడరేషన్ విధానాన్ని అనుసరించాల్సి ఉంటుందని, ఇక్కడ ఆ అవసరం రాలేదని చెప్పినా సింగిల్ జడ్జి పరిగణనలోకి తీసుకోలేదు.

కార్పొరేట్ ఉద్యోగానికి రాజీనామా చేసి 10 నుంచి 12 గంటలు చదివినా సింగిల్ డిజిట్ మార్కులు వచ్చాయన్న అభ్యర్థి నైపుణ్యం ఆధారంగా పరీక్ష నిర్వహణను ప్రశ్నించడం సరికాదు. జవాబుల 'కీ'కి సంబంధించి కమిషన్ విరుద్ధమైన వైఖరి అనుసరించిందని జడ్జి పేర్కొన్నప్పటికీ అభ్యర్థులెవరూ 'కీ'ని కోరలేదు. జవాబులకు సంబంధించి సరైన వివరణ లేదనడానికి ఎలాంటి ఆధారాలు లేవు.

ఎక్కువ మంది అభ్యర్థులు హాజరైన సందర్భాల్లో పలువురికి ఒకే రకమైన మార్కులు రావడం సహజమే. పక్కపక్కనే ఉన్న అభ్యర్థులకు ఒకే రకమైన మార్కులు వచ్చినప్పటికీ... వేర్వేరు పేపర్లలో మార్కుల్లో తేడా ఉంటుంది. 719 మంది ఒకే రకమైన మార్కులు సాధించారన్న కారణానికి కమిషన్ ఇచ్చిన గణాంకాలను, వివరణను సింగిల్ జడ్జి పరిగణనలోకి తీసుకోలేదు.

ఇంగ్లిష్‌లో అర్హత సాధించనివారి జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడం ద్వారా కమిషన్ తన నిబంధనలనే ఉల్లంఘించిందని జడ్జి పేర్కొన్నారు. ఇంగ్లిష్ జవాబు పత్రాల మూల్యాంకనం తొలుత చేస్తామని నోటిఫికేషన్‌లో పేర్కొనలేదు. అన్ని జవాబు పత్రాల మూల్యాంకనం ఒకేసారి జరుగుతుంది. అలాంటప్పుడు ఇంగ్లిష్ కంటే ముందు మిగతావి జరగవచ్చు.

మూడు భాషల్లో నిపుణులైనవారు మూల్యాంకనం నిర్వహించగా ఎలాంటి ఆధారాలు లేకుండా తెలుగు మాధ్యమంలో రాసిన వారికి అన్యాయం జరిగిందని జడ్జి తప్పుగా భావించారు.



# రూ.100 కోట్ల క్లబ్బులో చేరిన మిరాయ్

హను–మాన్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న తేజ సజ్జ ‘మిరాయ్’ మూవీతో మరో బ్లాక్‌బస్టర్ తన ఖాతాలో వేసుకున్నాడు. తేజ ప్రధాన పాత్రలో నటించిన మిరామ్ మూవీలో మంచు మనోజ్ విలన్‌గా నటించాడు. రితికా నాయక్ హీరోయిన్‌గా యాక్ట్ చేయగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్‌నిర్మించిన ఈ మూవీకి హరి గౌర సంగీతం అందించాడు. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ ఐదు రోజుల్లోనే సెంచరీ కొట్టేసింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. మిరాయ్ రూ.100 కోట్లు కొల్లగొట్టిందంటూ పోస్టర్ రిలీజ్ చేసింది. టికెట్ రేట్లు పెంచకుండానే మిరాయ్ ఈ రేంజ్‌లో వసూళ్లు రాబట్టడం విశేషం! గొప్ప మనసుతో సినిమాకు బ్రహ్మరథం పట్టిన ప్రేక్షకులకు, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు మనోజ్ కృతజ్ఞతలు తెలిపాడు. ఇది మంచి సినిమా సాధించిన విజయం అని అభివర్ణించాడు.



# హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనీకి బాలీవుడ్ బంపర్ ఆఫర్.. రూ.530 కోట్లతో భారీ డీల్!

హాలీవుడ్ స్టార్ నటి సిడ్నీ స్వీనీ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇండియాకు చెందిన ఒక అగ్ర నిర్మాణ సంస్థ భారతీయ చిత్రంలో నటించడానికి ఆమెకు ఏకంగా రూ.530 కోట్లు ఆఫర్ చేసినట్లు తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే భారత సినీ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన చిత్రాలలో ఒకటిగా నిలవనుంది. ఈ సినిమాలో సిడ్నీ ఒక యువ అమెరికన్ స్టార్ పాత్రలో కనిపించనుందని ఆమె ఒక భారతీయ సెలబ్రిటీతో ప్రేమలో పడుతుందని కథనం చెబుతోంది. సినిమా షూటింగ్ 2026 ప్రారంభంలో న్యూయార్క్, పారిస్, లండన్, దుబాయ్‌లతో సహా పలు అంతర్జాతీయ నగరాల్లో జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు సిడ్నీ మొదట ఆశ్చర్యపోయినా ప్రాజెక్ట్ ఆమెకు ఆసక్తికరంగా ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. అయితే, ఈ వార్తలపై సిడ్నీ స్వీనీ లేదా ఆ నిర్మాణ సంస్థ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. కాబట్టి, ఇది కేవలం ఊహాగానాలేనా లేక నిజంగానే ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుందా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.



# ఊహించని సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నాం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుజిత్ కాంబోలో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ ‘ఓజీ’. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్రలో కనిపించనుండగా..పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. డీవీవీ దానయ్య నిర్మిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈక్రమంలో.. ప్రమోషన్స్ జోరు పెంచిన ప్రియాంక మోహన్ ఓ ఇంటర్వ్యూలో భాగంగా ఆసక్తికర కామెంట్స్ చేసింది.“పవన్ కళ్యాణ్ గారు చాలా కష్టపడతారు. ఆయన ఒక రోజు ముందుగానే ఆ సన్నివేశానికి సిద్ధమై, దర్శకుడు, నటులను కలిసి, దానిని మరింత మెరుగుపరిచేందుకు చర్చిస్తారు. పలు సన్నివేశాలను మరింత అందంగా తీర్చిదిద్దారు. నేను ‘సువ్వి సువ్వి’ పాటలో మాత్రమే ఉన్నాను. సినిమాలో నాకు వేరే పాటలు లేవు. ఎందుకంటే ‘ఓజీ’ మొత్తం యాక్షన్ సీన్స్‌తో నిండి ఉంది. నేను ఈ సినిమా చూడలేదు. నాకు మొదటి రోజే పవన్ కళ్యాణ్ గారి అభిమానులతో చూడటం ఇష్టం. ఎవరో అన్నారు, సంధ్యా థియేటర్‌లో బాగుంటుందని వీలైతే ఈ స్క్రీన్‌లో మూవీ చూడాలని అనుకుంటున్నాను. అలాగే నాకు ఇమ్రాన్ హష్మీ గారితో కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి. దాని గురించి ఇప్పుడు మాట్లాడదలచుకోలేదు. ఆ సర్ప్రైజ్ సెప్టెంబర్ 25న థియేటర్లలో చూడండి. చివరగా నేను ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను.. గత కొద్ది కాలంగా కొందరు డబ్బులిచ్చి మరీ నాపై ట్రోల్స్ చేపిస్తున్నారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో నెగెటివిటీని ప్రచారం చేస్తున్నారు.

# ‘ఈగల్-2’ ఉందంటున్న నిర్మాత



ఒక ఫ్లాప్ సినిమాకు ఎవ్వరైనా సీక్వెల్ తీయాలని అనుకుంటారా? రెండు భాగాలుగా తీయాలనుకున్న సినిమాకు కొంత షూటింగ్ చేసి ఉంటే ఆలోచిస్తారేమో కానీ.. అలా కాని పక్షంలో అయితే మాత్రం సీక్వెల్ చర్చే ఉండదు. కానీ పీపుల్ మీడియా అధినేత టి.జి.విశ్వప్రసాద్ మాత్రం తన బేనర్లో వచ్చిన ఒక ఫ్లాప్ చిత్రానికి సీక్వెల్ చేయాలనుకుంటున్నారు. ఆ చిత్రమే.. ఈగల్. రవితేజ హీరోగా యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఈ చిత్రం గత ఏడాది ఫిబ్రవరిలో భారీ అంచనాల మధ్య రిలీజై నిరాశపరిచింది.ప్రోమోలు చూసి ఏదో ఊహించుకున్న ప్రేక్షకులకు ఈ సినిమా పెద్ద షాకే ఇచ్చింది. వీకెండ్లో కూడా సరిగా నిలబడలేకపోయిన ఈ చిత్రం.. తర్వాత పూర్తిగా చల్లబడిపోయింది. ఐతే సినిమా సరిగా ఆడకపోయి ఉండొచ్చు కానీ.. కంటెంట్ పరంగా ఇది తీసి పడేసే సినిమా కాదని అంటున్నారు విశ్వప్రసాద్. ఈగల్-2 తీయడంపై సీరియస్‌గానే ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్తీక్ ఈ సినిమాను బాగానే తీసినా.. పొజిషనింగ్ సరిగా లేదని.. స్క్రీన్ ప్లేలో కొంచెం మార్పులు ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈగల్ క్లైమాక్స్ వన్ ఆఫ్ ద బెస్ట్ అని.. ఆ విషయంలో రెండో మాట లేదని ఆయనన్నారు. అందుకే సీక్వెల్ తీయడం గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. థియేటర్లలో ఈ సినిమా ఉన్నంతలో బాగానే ఆడిందని.. అమ్మిన రేట్లతో పోలిస్తే నాలుగైదు కోట్ల నష్టమే వచ్చిందని ఆయన చెప్పారు.

# ‘ప్రేమకు నమస్కారం’ అంటున్న షణ్ముఖ్ జస్వంత్..




యూఇన్‌ఫ్లూయెన్సర్‌గా యూట్యూబ్‌లో సెన్సేషన్ సృష్టించిన వారు ఇప్పుడు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తూ.. సక్సెస్ అందుకుంటున్నారు. ఇప్పుడు ఈ లిస్ట్‌లో మరో ఇన్‌ఫ్లూయెన్సర్ జాయిన్ అయ్యాడు. యూబ్యూడ్ సన్సేషన్ షణ్ముఖ్ జస్వంత్ హీరోగా ఓ కొత్త మూవీని ప్రకటించాడు. ఈ చిత్రానికి వి. భీమ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. ఏబీ సినిమాస్ పతాకంపై అనిల్ కుమార్ రవడ, భార్గవ్ మన్నె నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేస్తూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. ‘ప్రేమకు నమస్కారం’ అనే టైటిల్‌తో రాబోతున్న ఈ మూవీలో ఉల్క గుప్తా హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివాజీ, భూమిక కీలకపాత్రల్లో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ విషయానికి వస్తే.. ఇదొక యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌లా కనిపిస్తుంది. లవ్ ఫెయిల్యూర్స్.. లవ్ బ్రేకప్ అయిన వాళ్లంతా ఒక దగ్గర చేరి మాట్లాడుకుంటున్న సంభాషణలు, వాళ్ల గర్ల్‌ఫ్రెండ్స్ తమకు ఎలా హ్యాండ్ ఇచ్చారు అని చెప్పుకునే ఫన్నీ బాధలు అన్ని ఎంతో ఎంటర్‌టైనింగ్‌గా ఉన్నాయి. ఇక ఫైనల్‌గా ఫణ్ముఖ్ ఇది పాన్ ఇండియా ప్రేమ ప్రాబ్లమ్ అని చెప్పడం, మీరు అమ్మాయి దక్కలేదని మందుకు, సిగరెట్లకు ఖర్చు పెట్టే డబ్బులతో కైలాసగరి దగ్గర ల్యాండ్‌తో పాటు కారు కొనుక్కోవచ్చు అని చెప్పే సంభాషణలు నేటి యూత్‌కు, వాళ్ల ప్రేమకు ఎంతో కనెక్ట్ అవుతాయి. టోటల్‌గా ప్రేమకు నమస్కారం అనే టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో.. సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతూ యూత్‌ను ఆకట్టుకుంటుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.